KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి:1 సంచిక:7 శుక్రవారం, డిసెంబర్ 6, 2024 ఎడిటర్ : సందెపల్లి క్రాంతికుమార్ పేజీలు : 8 వెల : 3 రూ/-

## నేటి మాట




ఈ ప్రపంచం బాధ పడేది చెడ్డవారి హింసవల్ల కాదు, మంచివారి మౌనం వల్ల
- నెపోలియన్

# పోరాటం అన్నది కొత్త కాదు




**హైదరాబాద్ :**మాజీమంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అరెస్టు చేయడం సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరమైనా కూడా ప్రజలకు ఎటువంటి న్యాయం జరగలేదని మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని బి.ఆర్.ఎస్ పర్స్నెక్షన్ పార్టీగా ప్రశ్నిస్తూనే ఉంది ఈ ప్రశ్నలకు తాకిడిని తట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి హరీష్ రావు ని పలుమాల్లో అరెస్టు చేస్తూనే వచ్చింది ఎట్లున్న తెలంగాణ ఎట్లా అయిందో మన కళ్ళ ముందరే కనిపిస్తుంది ఈ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత మొదటగా నష్టపోయింది మాత్రం రైతులే అని ఎన్నోసార్లు మీడియా ముఖంగా హరీష్ రావు తెలపడం జరిగింది ప్రభుత్వ విఫలాలు ఎప్పటికి అప్పుడు ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను కావచ్చు మీడియాను కావచ్చు ఎంతో మందిని వేధిస్తున్న ఈ ప్రభుత్వ తీరును చూసి అందరికీ అండగా నిలుస్తున్న హరీష్ రావు బలాన్ని చూసి ఎలాగైనా సరే అరెస్టు చేసి జైలుకు పంపాలని కోరుకుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లేనిపోని అపాండాలను మోపుతూ ఫోన్ టాపింగ్ అంటూ ప్రజలకు తప్పుడు ఆధారాలు చూపుతున్న ఈ ప్రభుత్వ తీరు ఇప్పటికైనా మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీకే నష్టం

# ర్యాంక్‌ల కోసం ప్రెజర్




**హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ విద్య నాణ్యమైనదిగా అందించడంలో గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం విఫలం అయినందున గత కొన్ని ఏళ్ల నుండి ప్రైవేటు విద్యకు అలవాటు పడ్డ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు. విద్యార్థులను ఆ ప్రైవేట్ సంస్థలు ర్యాంకుల కోసం అధిక మార్కుల కోసం ప్రెజర్ కుక్కర్ల ప్రెషర్ పెడుతూ ఇబ్బంది పెడుతూ వల్ల మానసిక స్థితిని పట్టించుకోకుండా కేవలం వాళ్ళ సంస్థ పేరు కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టి సూసైడ్ వరకు తీసుకెళు _న్నారుఎంతోమంది విద్యార్థులు వారి ప్రజలను తట్టుకోలేక ఇంట్లో చెప్పుకోలేక సూసైడ్ చేసుకుంటున్నటువంటి ఘటనలు రోజు చూస్తున్నాం ముఖ్యంగా నారాయణ శ్రీ చైతన్య అలాంటి కార్పొరేట్ కాలేజీలలో స్కూల్లలో ఈ ఆనవాయితీగా మారింది ప్రభుత్వ బళ్ళు బాగుపడిన రోజు ఈ బల్లను పట్టించుకోకుండా ప్రభుత్వ విద్య వైపే ప్రజల ముగ్గు చూపుతారు కానీ ఈ ప్రైవేట్ సంస్థలన్నీ ప్రభుత్వంలో ఉన్న నాయకుల కనుసన్నల్లో నడుస్తున్నాయి ఎవరి మామూలు వారికి పోతున్నాయి ఇక ప్రభుత్వ విద్యపై ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై విద్యార్థినీలపై ఎందుకు ఈ ప్రభుత్వ పెద్దలు దృష్టి పెడతారు నేటి బాలలే రేపటి పౌరులు అని చిన్నప్పటి ప్రభుత్వ పాఠ్య పుస్తకాల పైన చూస్తుండే వాళ్ళం కానీ ఆ బాలల పసి మనసును విరిచేస్తూ వారి వారి పాఠశాలల పేరు కోసం హాస్టల్లో ఫ్యానులకు వేలాడదీసే వరకు తీసుకొస్తున్నారు దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాం. ఈ ప్రపంచం బాధ పడేది చెడ్డవారి హింసవల్ల కాదు, మంచివారి మౌనం వల్ల - నెపోలియన్



## ప్రభుత్వ పాలనను ప్రశ్నిస్తే జైలుకా..?

### - ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్

2లో..

## హైదరాబాద్‌లో ఫ్లైఓవర్ల నిర్మాణానికి రూ.5,942 కోట్లు

2లో..



## ఇస్రో ఖాతాలో మరో సక్సెస్

2లో..



## ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం : కవిత

2లో..

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### - ఇందిరా మహిళా శక్తి బజార్‌లో రేవంత్ రెడ్డి కీలక ప్రకటన




**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరలను చేయడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్‌ను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడారు. గతంలో తాను తెలంగాణ హ్యాండ్లూమ్‌కి వీరాభిమానినని ప్రస్తుతం తెలంగాణ స్వయం ఉపాధి సంఘాలకు కూడా అభిమానినయ్యానంటూ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. భారతదేశమంటే గ్రామాలేనని గ్రామాల్లో మహిళల అభివృద్ధే సమగ్రాభివృద్ధి అని గవర్నర్ అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా మనల్ని అభినందించడానికి వచ్చిన గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ పవర్ ప్రాజెక్టులలో అడబిడ్డలు అదానీ, అంబానీలతో పోటీ పడాలని ప్రభుత్వం నిర్దిష్ట కార్యక్రమంలో

2లో..

# ఇండ్లు కట్టించే బాధ్యత నాది



- ఇల్లు కట్టుకుంటే రూ.5 లక్షలు
- ప్రత్యేక యాప్ లాంచ్ చేసిన సీఎం
- లబ్ధిదారుల ఎంపికలో ఆదివాసీలకు ప్రత్యేక కోటా

**తెలంగాణలోని ఇండ్లులేని పేదలకు తీపి కబురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. త్వరలోనే లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వనున్నారు. ఈ మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం డిజైన్ చేసిన ప్రత్యేక యాప్, మోడల్ హౌజ్ నిర్మాణాలను సీఎం రేవంత్ లాంచ్ చేశారు. సెక్రటేరియట్ వేదికగా డిప్యూటీ సీఎం భట్టి, తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు.**




**హైదరాబాద్** తెలంగాణలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చింది ప్రభుత్వం. దీని కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన సర్వే యాప్‌ను సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సర్వేను మొదట పైలట్ ప్రాజెక్టు కింద మహబూబ్‌నగర్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్ జిల్లాల్లో చేయనున్నట్టు సీఎం రేవంత్ వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్‌ను ప్రారంభించిన సందర్భంగా

2లో..



## కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

2లో..

# పాఠశాల్లలో మధ్యాహ్న భోజనంఅంశంలో హైకోర్టు ఆదేశాలు

### - అస్వస్థతకు గురైన ఘటనపై నివేదిక కోరిన హైకోర్టు




**హైదరాబాద్** పాఠశాల్లలో విద్యార్థులకు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు

2లో..


# మహారాష్ట్రలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

### - సీఎంగా దేవేంద్ర ఫడణవీస్
### - డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ శిందే, పవార్



**ముంబై** మహారాష్ట్రలో గురువారం సాయంత్రం 'మహాయుతి' ప్రభుత్వం కొలువుదీరింది. బీజేపీ అగ్రనేత దేవేంద్ర ఫడణవీస్ సీఎంగా, శివసేన అధినేత ఏక్‌నాథ్ శిందే, ఎన్సీపీ అగ్రనాయకుడు అజిత్ పవార్‌లు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దక్షిణ ముంబయిలోని ఆజాద్ మైదానంలో అట్టహాసంగా

2లో..



## ఢిల్లీలో కొంత మెరుగు

2లో..

# జిల్లాల్లో అంతర్ పంటగా గంజాయి

**అదిలాబాద్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు జోరుగా సాగుతుంది. ఇందుకు సంబంధించి పక్కా సమాచారం అందటంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఏజెన్సీ ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టి.. నిందితులను కటకటాల్లోకి పంపుతున్నారు. రవాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో, అటవీ పరిసర ప్రాంతాల్లో అంతర పంటగా గంజాయి సాగు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో జిల్లా పోలీసులు అప్రమత్తయ్యారు. పక్కా సమాచారంతో గంజాయి క్షేత్రాలపై దాడులు చేపట్టారు. ఇంటెలిజెన్సీ నిఘా నివేదిక ప్రకారం? ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. కొందరు ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో నేరుగా పోలీసులే రంగంలోకి దిగారు. విస్తృతంగా దాడులు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే? చాలా ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నారు. కడెం, పెంబి దస్తురాబాద్ పరిధిలోని మారుమూల గిరిజన గూడాల్లో గంజాయి సాగు ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు దాడుల్లో తేలింది. దట్టమైన అడవిగా పేరు గాంచిన అల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో కొందరు పోడు వ్యవసాయం చేస్తున్నారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ఏరియాగా కూడా గుర్తింపు పొందింది. అయితే ఇక్కడ నివాసం ఉంటున్న కొందరు? గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కంది పంటను పోలి ఉండే గంజాయి మొలకల ద్వారా దందాను కొనసాగిస్తున్నారు. నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి శర్మల ఆధ్వర్యంలో స్వయంగా పోలీసులు సోదాలు నిర్వహించారు. అల్లంపల్లి అటవీ పరిధిలోని మంగల్ సింగ్ తాండ, బాబా నాయక్ తండా మధ్య ఉన్న దట్టమైన అడవుల్లో తనిఖీలు చేపట్టారు. ఇక్కడ అంతు చిక్కని రీతిలో పోలీసులకు 70 లక్షలకు పైగా విలువైన గంజాయి పట్టుబడింది. ప్రధాన సూత్రదారులను ఆరుగురిని అరెస్టుచేశారు. గత ఏడాది కడెం మండలం ఇస్లాంపూర్ ప్రాంతంలో భారీ ఎత్తున పంట సాగు చేస్తున్న గంజాయి మొక్కలను పోలీసులు ధ్వంసం చేశారు. గంజాయి సాగు పెద్ద ఎత్తున ఉన్నప్పటికీ అబ్కారీ శాఖ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. మొక్కుబడిగా కొన్నిచోట్ల సోదాలు చేస్తూ? నిందితులను అరెస్టు చేసిచేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. గంజాయికి బానిస అవుతూ యువత పక్కదారే పట్టే అవకాశాలు ఉన్నాయని? ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. గంజాయి సాగుతో పాటు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల హెచ్చరించారు. ఇటీవలే పలుచోట్ల జరిపిన తనిఖీల్లో భారీగా గంజాయిని పట్టుకున్నామని చెప్పారు. యువతను పెడదోవ పట్టకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# అల్లు అర్జున్ పోస్టర్ల చించివేత

**పిఠాపురం** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గం పిఠాపురం లో గతంలో ఫ్లెక్సీలు రగడ చోటు చేసుకుంటే ఇప్పుడు పోస్టర్లు రగడ చెలరేగింది. పిఠాపురం అన్న క్యాంటిన్ సమీపంలో పుష్పా-2 సినిమా పోస్టర్లు చించివేసారు. పోస్టర్లపై అల్లు అర్జున్ ముఖాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చించేసారు. వెంకటేశ్వర, అన్నపూర్ణ థియేటర్లలో పుష్పా-2 సినిమా విడుదల కానున్న సమయంలో ఈ ఘటన జరగడంతో బన్నీ అభిమానులు ఆవేదనలో వుండిపోయారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు

**హైదరాబాద్** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. గచ్చిబౌలి పోలీసులు కౌశిక్ రెడ్డిని కొండాపూర్లోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలియగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, రాకేశ్ రెడ్డి సహా పలువురు బీఆర్ఎస్ నేతలు అక్కడికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బుధవారం తన ఫోన్ను సీఎం రేవంత్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్ రెడ్డి ట్యాప్ చేస్తున్నారంటూ కౌశిక్ రెడ్డి బంజారాహిల్స్ పీఎస్ పిర్యాదు చేయడానికి వెళ్లారు. అయితే, ఆయన వెళ్లేసరికి సంబంధిత అధికారి లేకపోవడంతో కౌశిక్ రెడ్డి తన అనుచరులతో కలిసి హంగామా చేశారు. దాంతో విధులకు ఆటంకం కలిగించారంటూ పోలీసులు పిర్ఆదు చేసారు. ఈ నేపథ్యంలో ఆయనపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు కావడం జరిగింది. గురువారం ఆయనను అరెస్ట్ చేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టు

# అప్రజాస్వామికం..

**- బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్...**

**జమ్మికుంట** మాజీ మంత్రి హరీష్ రావు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, లను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ అన్నారు. గురువారం రోజున స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అవుతున్న ఆరు గ్యారెంటీల ను అమలు చేయకపోవడం వాటి మీద ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, తన ఫోన్ టాపింగ్ చేస్తున్నారు అని ప్రజాస్వామ్యబద్ధంగా బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇస్తే అక్కడ ఉన్న సిఐ దరఖాస్తు తీసుకోకుండా కౌశిక్ రెడ్డి,ని రెచ్చగొట్టే విధానంగా మాట్లాడి గురువారం తెల్లవారుజామున ఎమ్మెల్యే ఇంటిముందు పోలీసులను మోహరించి అక్రమ అరెస్టు చేయాలని చూస్తున్న పోలీస్ అధికారులు ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ ఉన్నారు ఎప్పుడు ఒక్కటే ప్రభుత్యం ఉండదు అని అధికారులు గుర్తుంచుకోవాలి అని అన్నారు, మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకోసమే పనిచేస్తాం మీరు చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేసేదాకా ఊరుకునేది లేదు అని అన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అన్నప్రసాద వితరణ విభాగాన్ని పరిశీలించిన కార్యనిర్వాహనాధికారి



**శ్రీశైలం** దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఎం. శ్రీనివాసరావు అధికార బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన దేవస్థానం అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. అన్నప్రసాదవితరణ మందిరంలోని భోజనశాలలు, పాకశాల, కురగాయలు నిల్వచేసే కోల్డ్ స్టోరేజ్, అన్నప్రసాదాల స్టోరు మొదలైనవాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాల వితరణలో వండుతున్న రోజువారి వంట వివరాలు మొదలైన వాటిని అడిగితెలుసుకున్నారు. వంటశాలలో ఈ రోజు అన్నప్రసాదవితరణకు వండిన వంటకాలను కూడా పరిశీలించారు. వంటకాలన్నింటిని రుచికరంగా తయారు చేస్తుండాలని పాకశాలసిబ్బందికి సూచించారు. ఈ విషయమై అధికారులు ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాదాలను స్వీకరించేందుకు వచ్చిన భక్తులతో మర్యాదతతో మెలగాలని అన్నప్రసాద వితరణ సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా వంటశాలను, భోజనశాలను మరియు అన్నదాన ప్రాంగణమంతా కూడా ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ అన్నప్రసాదవితరణలో రోజువారిగా ఉపయోగించే కూరగాయలన్నీ తాజాగా ఉండాలన్నారు. తరువాత వారు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్న పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి అన్నప్రసాదవితరణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తులందరు కూడా దేవస్థానం అందజేస్తున్న అన్నప్రసాదాల పట్ల పూర్తి సంతృప్తివ్యక్తం చేశారు. తరువాత కమాండ్ కంట్రోల్ రూమును పరిశీలించారు. క్షేత్రపరిధిలో వివిధ చోట్ల ఏర్పాటు చేయబడిన సీసీ కెమెరాల వివరాలను ఇంజనీరింగ్ అధికారులు కార్యనిర్వహణాధికారివారికి వివరించారు

# ప్రభుత్వ పాలనను ప్రశ్నిస్తే జైలుకా..?

వేదికగా రేవంత్ సర్కార్పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# ఇండ్లు కట్టించే బాధ్యత నాది

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గొప్ప లక్ష్యం ఇందరిమ్మ ఇళ్ల కాన్సెప్ట్ తీసుకొచ్చారని అయితే వ్యవస్థలో లోపాలు కారణంగా ఎప్పటికప్పుడు దీని ఉద్దేశం దెబ్బతింటోందని అన్నారు. ఇసారి అలాంటి తప్పులు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక యాప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్ట వెల్లడించారు. వివరాలు సేకరించిన తర్వాత ఆ వివరాల నుంచి నిజమైన లబ్ధిదారులను ఆర్టిపిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా గుర్తించబోతున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని ప్రణాళికలు రచించామన్నారు రేవంత్ రెడ్డి. ఈ మేరకు అనుతులు కూడా ఇచ్చినట్టు పేర్కొన్నారు. తొలి సంవత్సరంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు చొప్పున పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్టు వెల్లడించారు. ఆ దిశగానే అడుగులు వేస్తున్నామన్నార. తాము కొత్తగా ఇళ్లు నిర్మించడమే కాకుండా కేసీఆర్ హయాంలో సగంలో వదిలేసిన ఇళ్లను కూడా పూర్తి చేస్తున్నామని తెలిపారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం అరవై నుంచి అరవై ఐదు వేల ఇళ్లు మాత్రమే పూర్తి చేసిందని వెల్లడించారు. గోండులు, ఆదివాసీలు లాంటి వారికి మేలు చేసేలా ఇందిరమ్మ ఇళ్ల పథకంలోని రూల్స్ సవరించినట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. వాళ్లకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని పేర్కొన్నారు. ఈసారి యాప్ ద్వారా సేకరించిన వివరాలు, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు క్రోడీకరించి లబ్ధిదారుల ఎంపికను ఏఐతో పూర్తి చేస్తామని తెలిపారు. ఇళ్లు అనేది ప్రతి ఒక్కరికీ ఒక సెంటిమెంట్ అని అన్నారు రేవంత్ రెడ్డి. అందుకే ప్రతి ఒక్కరూ సొంత ఇంటిలో ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తామన్నారు. అందుకే ఆనాడు ఇందిమ్మ కూడు, గూడు, గుడ్డ కల్పించేందుకు ప్రయత్నించారన్నారు. ఆ స్ఫూర్తితోనే ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. రేషన్ కార్డు, సొంత స్థలం ఉన్న లబ్ధిదారులకే తొలి విడతలో ప్రాధాన్యత ఇస్తామన్నారు రేవంత్. రెండో విడతలో స్థలం లేని వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక మార్గదర్శకాలు విడుదల చేస్తామన్నార రేవంత్ రెడ్డి. ఈ ఏడాదిలో తెలంగాణలో 4,16,500 ఇళ్లు నిర్మించనున్నారు. వీటితోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా చేయనున్నారు. మరోవైపు యాప్ లాంఛింగ్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇంటి నమూన ఆకట్టుకుటోంది.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

ముందుకు వెళుతోందన్నారు. ఇది నెరవేరాలంటే స్వయం సహాయక సభ్యుల సంఖ్య 65 లక్షల నుంచి కోటి మందికి చేరాలి. కోటి మందిని కోటీశ్వరులను చేసే బాధ్యత మాది. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. ఈ ఏడాది ఆడబిడ్డల తరపున రూ.4వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించాం. ఆడబిడ్డలను దృష్టిలో పెట్టుకుని వారి సాధికారతకు మేం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మీలో ఉన్న శక్తిని, నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటడానికే హైటెక్ సిటీలో స్టాల్స్ ఏర్పాటు చేసామని సీఎం రేవంత్ వివరించారు. మహిళా శక్తిని గొప్పగా చాటే బాధ్యత మీపై ఉంది. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోబోతున్నాం. లక్ష మంది మహిళలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి మీ అందరినీ అక్కడికి ఆహ్వానిస్తున్నాం. మీ కరతాల ధ్వణుల మధ్య తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మహారాష్ట్రలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

జరిగిన కార్యక్రమంలో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వీరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, ఏపీ సీఎం చంద్రబాబు, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల నుంచి 19 మంది ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఫడణవీస్ సీఎంగా ప్రమాణం చేయడం ఇది మూడోసారి. కాగా, ఫడణవీస్ 1989లో ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించి 22 ఏళ్ల వయసులోనే నాగ్‌పూర్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 1997లో మేయర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1999 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చిన ఆయన 2014లో మొదటిసారి సీఎంగా ఎన్నికయ్యారు. 2019 నవంబర్ 23న రెండోసారి సీఎంగా ప్రమాణం చేశారు. అయితే, సరిపడా బలం లేకపోవడంతో 3 రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇప్పుడూ మూడోసారి సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల ఫలితాల తర్వాత మహారాష్ట్ర సీఎం ఎవరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ముంబయిలో బుధవారం బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో ఫడణవీస్ పేరు ఖరారు చేయడంతో ప్రతిష్టంభనకు తెరపడింది. మిత్ర ధర్మాన్ని పాటిస్తూ బీజేపీ అధిష్టానం శిందే, అజిత్ పవార్‌లకు డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించింది. కాగా, అజిత్ పవార్ బాధ్యతలపై బుధవారమే ఓ స్పష్టత రాగా శిందే బాధ్యతలు స్వీకరిస్తారా.? లేదా.? అనే దానిపై టెన్షన్ నెలకొంది. అయితే, శివసేన అధికారిక ప్రకటన చేయడంతో ప్రతిష్టంభన వీడింది. నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 'మహాయుతి' కూటమి మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు 233 స్థానాల్లో విజయం సాధించింది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 51 చోట్ల గెలుపొందింది. బీజేపీ 132 స్థానాలు గెలిచి అతి పెద్ద పార్టీగా అవతరించింది. శివసేన (ఏక్‌నాథ్ శిందే) వర్గం 57, ఎన్సీపీ (అజిత్ పవార్) వర్గం 41 స్థానాల్లో గెలుపొందాయి. ఇక శివసేన (ఉద్ధవ్) పార్టీ 20 చోట్ల విజయం సాధించగా కాంగ్రెస్ 16, ఎన్సీపీ (ఎస్పీ) 10 స్థానాలు గెలుచుకున్నాయి. సమాజ్‌వాదీ పార్టీ 2, జన్ సురాజ్య శక్తి 2, రాష్ట్రీయ యువత స్వాభిమాన్ పార్టీ, రాష్ట్రీయ సమాజ్ పక్ష, ఏఐఎంఐఎం, సీపీఎం, పీడబ్ల్యూపీఐ, ఆర్‌వీఏ చెరో ఒక స్థానం చొప్పున గెలుపొందగా, స్వతంత్ర అభ్యర్థులు 2 స్థానాల్లో విజయం సాధించారు.

# ఇస్రో ఖాతాలో మరో సక్సెస్

శ్రీహరికోట శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి పీఎస్ఎల్వీ సీ59 వాహకనౌక విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. గురువారం సాయంత్రం 4:04 గంటలకు రాకెట్ నిప్పులు చిమ్ముతూ కక్ష్యలోకి ప్రవేశించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా - 3తో పాటు మరికొన్ని చిన్న ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. 550 కిలోల బరువున్న ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ రాకెట్ కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. సూర్యుని బాహ్య వాతావరణమైన కరోనాపై పరిశోధన చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఈ తరహా ప్రయోగం చేపట్టడం ప్రపంచంలోనే ఇదే మొదటిసారని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తెలిపింది. కాగా, బుధవారం ఈ ప్రయోగం నిర్వహించాల్సి ఉండగా సాంకేతిక కారణాలతో గురువారానికి వాయిదా పడింది. పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమ్‌నాథ్ హర్షం వ్యక్తం చేస్తూ శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ప్రోబా - 3 ఉపగ్రహాలను విజయవంతంగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టగలిగామన్నారు. అలాగే, ప్రోబా తదుపరి చేపట్టబోయే ప్రయోగాలను ఆయన విషెష్ చెప్పారు. ఇస్రో వాణిజ్య విభాగం న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ భాగస్వామ్యంతో ఈ ప్రయోగం చేపట్టామని పీఎస్ఎల్వీకి మరిన్ని అవకాశాలు కల్పించిన ఎన్ఎస్ఐఎల్‌కు ధన్యవాదాలు తెలిపారు. డిసెంబరులో స్పేటెక్స్ పేరుతో పీఎస్ఎల్వీ - సీ60 ప్రయోగం ఉంటుందని చెప్పారు. ఈ ఉపగ్రహంతోనే ఆదిత్య ఎల్ - 1 సోలార్ మిషన్ కొనసాగుతుందన్నారు. ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా 3తో పాటు మరికొన్ని చిన్న ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ - సీ59 రాకెట్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. సూర్యుని బాహ్య వాతావరణమైన కరోనాపై పరిశోధన చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం కాగా కృత్రిమ సూర్యగ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఉపగ్రహాలను నింగిలోకి పంపింది. ప్రోబా 3 మిషన్‌లో కరోనాగ్రాఫ్ స్పేస్ క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్ క్రాఫ్ట్ ఉన్నాయి. ఈ 2 ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి. ఈ ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుని బయటి పొర కరోనాను అధ్యయనం చేస్తాయి.

# హైదరాబాద్‌లో ఫ్లైఓవర్ల నిర్మాణానికి రూ.5,942 కోట్లు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చింది. ఈ మేరకు రూ.5,942 కోట్లకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మొత్తాన్ని హెచ్-సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్టులో భాగంగా చేపట్టే రోడ్ల విస్తరణకు ఖర్చు చేయనున్నారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఇటీవల హెచ్-సిటీలో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తాజాగా, ప్రభుత్వం జీహెచ్ఎంసీలోని ఆరు జోన్లలో 5 ప్యాకేజీల్లో చేపట్టనున్న పనులకు నిధులను మంజూరు చేసింది. సికింద్రాబాద్ జోన్‌లోని ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణ కోసం అత్యధికంగా రూ.940 కోట్లు విడుదల చేసింది. ఖాజాగూడ, ఐఐటీ జంక్షన్, విప్రో జంక్షన్ల అభివృద్ధికి రూ.887 కోట్లు, మియాపూర్ క్రాస్ రోడ్డు నుంచి ఆల్విన్ క్రాస్ రోడ్డు వరకు 6 లేన్ ఫ్లైఓవర్, లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు 3 లేన్ అండర్ పాస్ నిర్మాణానికి రూ.530 కోట్లను విడుదల చేసింది. టీకేఆర్ కాలేజీ జంక్షన్ నుంచి మందమల్లమ్మ చౌరస్తా వరకు సిక్స్ లేన్ ఫ్లైఓవర్ కోసం రూ.416 కోట్లు, రైతిబౌలి నుంచి నానల్ నగర్ జంక్షన్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.398 కోట్లు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.?

# ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం : కవిత

హైదరాబాద్: బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదు.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కవిత పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మా పార్టీ సీనియర్ నేతలను తక్షణమే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీని కవిత డిమాండ్ చేశారు.

# కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

హైదరాబాద్,డిసెంబర్ 5 (ఆర్ఎన్ఎ): బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిన్న డ్రోన్ కేసులో కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయాక కార్యకర్తలు గుర్తుకువస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గంధపు చెక్కల వ్యాపారి అంటూ ఒక బీఆర్ఎస్ నాయకుడు అగౌరవంగా మాట్లాడారని మండిపడ్డారు. కోమటిరెడ్డి సోదరుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ వారికి లేదన్నారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీకి రాని నాయకుడు ప్రతిపక్ష నేత ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలన్నారు.

# ఢిల్లీలో కొంత మెరుగు

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్‌గంజ్‌లో 164, ఆయా నగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముంద్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# పాఠశాల్లలో మధ్యాహ్న భోజనంఅంశంలో హైకోర్టు ఆదేశాలు

గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందని ఏఏజీ హైకోర్టుకు తెలిపారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే నిధులను 40 శాతం పెంచినట్లు తెలిపారు. పీఎం పోషణ్ పథకంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాలని విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కమిటీలు సరిగ్గా పని చేసేలా ఆదేశించాలని కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా వేసింది.

# అధికారుల తీరుపై రేవంత్ అసంతృప్తి

**హైదరాబాద్ :**రేవంత్ సర్కార్‌లోని కొందరు అధికారుల్లో ఒకరు ఈస్ట్ అంటే మరొకరు వెస్ట్ అంటున్నారట. ప్రభుత్వం ఒకటి చెప్తే తామొకటి చేస్తున్నారట. ఇన్నాళ్లు చూస్తూ వదిలేసిన సీఎం..వన్ ఇయర్ ప్రోగ్రెస్ రిపోర్ట్ చూశాక..కొందరు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నారట.ప్రతి చిన్న విషయానికి తాను చెప్తే తప్ప పనిచేయడం లేదని పలువురు ఎయాల పనితీరుపై గుర్రుగా ఉన్నారట సీఎం. ఇక చేసేదేం లేదు ప్రక్షాళన చేపడుదామని ఫిక్స్ అయిపోయారట. కీలక శాఖల్లో ఉన్నత హోదాల్లో ఉండి సరిగ్గా పనిచేయని అధికారులను మార్చేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.వాళ్ల పొజీషన్‌లో ఎవరినీ తీసుకోవాలో కూడా ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అంతా అనుకున్నట్లు జరిగితే ఈ పది రోజుల్లోనే సెక్రటేరియట్‌లోని కీలక శాఖల అధికారుల మార్పులు, చేర్పులు ఉంటాయంటున్నారు. ఈ నేపథ్యంలో ఏ అధికారికి ఏం పోస్ట్ దక్కబోతుంది.? ఇప్పుడున్న పోస్ట్ కంటే తక్కువ పోస్ట్‌కు వెళ్లేదెవరు.? ఏ అధికారి అందలమెక్కబోతున్నారు.? లూప్ లైన్‌లోకి వెళ్లేదెవరనే చర్చ సెక్రటేరియట్‌లో హట్ టాపిక్ మారిందిసమీక్షల్లో సీఎం ఓ డైరెక్షన్‌లో ఆర్డర్స్ ఇస్తే ఔట్ పుట్ మాత్రం ఇంకోలా వస్తుందని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు. ప్రభుత్వంపై ప్రజల్లో అనుకున్నంత సానుకూలత లేకపోవడానికి అధికారుల తీరే కారణమన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ హయాంలో పనిచేసినట్లు పలువురు అధికారులు సమర్థవంతంగా పనిచేయడం లేదన్న టాక్ వినిపిస్తోంది. సీఎంవోతో పాటు పలు శాఖల్లో ఉన్నతాధికారులు సమర్థవంతంగా పనిచేయడం లేదట. ఏదైనా అడిగితే ఏదో కారణం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారట. ఇదే సీఎం రేవంత్ రెడ్డికి ఆగ్రహం తెప్పించిందంటున్నారు. అందుకే అందరినీ మార్చేయండి..పనిచేసే వాళ్లనే కీలక శాఖల్లో పెట్టండి అంటూ ఆర్డర్స్ ఇచ్చేశారట ముఖ్యమంత్రి.ప్రభుత్వం ఆదాయం పెంచే మార్గాలపై అధికారులు దృష్టి పెట్టడం లేదట. కొత్తగా ఆదాయం పెంపు సంగతి పక్కన పెడితే..రెగ్యులర్‌గా ప్రభుత్వానికి వచ్చే ఆదాయమే పడిపోయిందట. అయినా అధికారుల్లో చలనం కనిపించడం లేదని ప్రభుత్వ పెద్దలు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక నిర్మల్ జిల్లాలోని ఇథనాల్ ఫ్యాక్టరీ వివాదం విషయంలో కూడా అధికారులు ప్రభుత్వాన్ని ముందే అలర్ట్ చేయలేదంటున్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చింది

గత బీఆర్ఎస్ ప్రభుత్వం.కానీ ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా స్థానికులతో కలిసి ఉద్యమం చేసింది అదే బీఆర్ఎస్ పార్టీ. కానీ ఈ విషయాలను ఉన్నతాధికారులెవరు ప్రభుత్వం దృష్టికి తీసుకురాలేదట. దీంతో చివరికి ఇథనాల్ ఫ్యాకరీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. అధికారులు పట్టనట్లు వ్యవహరించడం వల్లే..ప్రభుత్వం బద్నాం కావాల్సి వస్తుందని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు.ఇక లగచర్ల ఘటన కూడా అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందన్న టాక్ వినిపిస్తోంది. భూసేకరణ విషయంలో ముందుచూపుతో వ్యవహరించకుండా..కలెక్టర్‌పై దాడి జరిగే వరకు వ్యవహారం వెళ్లింది. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని, ముందస్తు ప్రణాళికతో వ్యవహరించి ఉంటే సర్కార్ వెనకడుగు వేయాల్సి వచ్చేది కాదంటున్నారు.ఇదే క్రమంలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ విషయంలోనూ అధికారుల నిర్లక్ష్యం ఉందన్న అభిప్రాయంలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారట. ఒక ఘటన జరగ్గానే వెంటనే రియాక్ట్ అయి చర్యలు తీసుకుంటే ఇష్యూ పెద్దది అయ్యేది కాదని..కానీ తమకెందుకులే అన్నట్లుగా వ్యవహరించడం వల్లే పరిస్థితి చేయిదాటిపోయే వరకు వచ్చిందంటున్నారు. వీటన్నింటికీ ప్రభుత్వ నిర్ణయాలు ఓ కారణమైతే..అధికారుల పనితీరు సరిగ్గా లేకపోవడమే కారణమన్న టాక్ వినిపిస్తోంది.ఇప్పటివరకు జరిగిన డ్యామేజ్ జరిగిపోయింది.

## అణగారిన వర్గాల హక్కులు, అభ్యున్నతి కోసం

# పోరాడిన యోధుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్

భీంరావ్ రాంజీ అంబేద్కర్ "బాబాసాహెబ్" అని ప్రసిద్ధి పొందారు. ధర్మశాస్త్రపండితుడిగా, భారత రాజ్యాంగ నిర్మాతగా, రాజకీయ నాయకునిగా, స్వంతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి గా, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకునిగా, వృత్తి రీత్యా న్యాయవాదిగా,అణగారిన వర్గాల హక్కులు, అభ్యున్నతి కోసం పోరాడిన యోధునిగా భారతదేశానికి సేవాలందించారు అంబెద్కర్. భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 సంవత్సరం ఏప్రిల్ 14 నాడు అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరమైన మహోం అను ఊరిలో (ఇప్పటి మధ్యప్రదేశ్ లో) రాంజీ మలోజీ సాక్పాల్ మరియు భీమాబాయ్ దంపతుల 14 వ మరియు చివరి సంతానంగా జన్మించాడు. అతని కుటుంబం ఆధునిక మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణం (మందనగడ్ తాలూకాలో) వారు కావున మరాఠీ నేపథ్యం కలవారు. వీరు మహర్ కులానికి చెందినవారు కావున అంటరానివారిగా సామాజిక మరియు ఆర్థికఇబ్బందులకు గురి అయ్యారు. బ్రిటీష్ ఈస్ట్ భారతదేశం కంపెనీ యొక్క సైన్యం లో అంబేద్కర్ పూర్వీకులు పనిచేశారు. వీరి తండ్రి భారత సేవలు మోహో సైనిక స్థావరంలో బ్రిటీష్ సైన్యంలో పనిచేశాడు. .బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురియై, బీదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో, స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనీషి శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్. లోకమాన్య బాలగంగాధర తిలక్, మహర్షి కార్వే వంటి అగ్రనాయకులు జన్మించిన మహారాష్ట్రంలోని రత్నగిరి జిల్లాలో, మందన్‌గాడ్ పట్టణానికి దగ్గరున్న అంబావాడే గ్రామంలో మెహర్ కులానికి చెందిన, రాంజీ సక్‌పాల్, భీమాబాయి దంపతుల 14వ సంతానంగా జన్మించిన వాడు అంబేద్కర్. భీమ్‌రావ్ ను తండ్రి చాలా క్రమశిక్షణతో పెంచాడు. బాల భీమ్‌రావ్ ప్రతిదినం రామాయణ, భారత, తుకారం, మోరోపంత్ ల భజన గీతాలు గానం చేసేవారు. ఆ కుటుంబం శాకాహారం మాత్రమే సేవించేది. మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవిసెలవుల్లో మామగారున్న గోరెగావ్ కు భీమ్‌రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళాడు. అనుకున్నట్లు, మామ స్టేషన్‌కు రాలేకపోయారు. స్టేషన్ నుండి, గ్రామానికి వెళ్ళటానికి బండిని కుదుర్చుకున్నారు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది. అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం. పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలు కొన్నారు. రెండింతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్‌రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలి దప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు. వీధికుళాయి నీరు తాగుతూ వున్న భీమ్‌రావ్ ను కొట్టి మంచినీరు త్రాగకుండా గెంటివేశారు. కులంపేర భీమ్‌రావ్ ను అవమానాలకు గురిచేశారు. రామ్‌జీ, సతారా వదలి పిల్లల చదువుకోసం బొంబాయి చేరారు. భీమ్‌రావ్ ఎల్ఫిన్‌స్టన్ హైస్కూల్ లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యారు. సంస్కృతం చదువు కోవాలని ఆశించారు. కులం అడ్డు వచ్చింది. ఇష్టంలేకున్నా పర్షియన్ భాష చదివారు. 16వ ఏటనే పెద్దలు అతనికి పెళ్ళి చేశారు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో నెగ్గారు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పై చదువులు చదవాలన్న పట్టుదలవల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపారు. విదేశంలో చదువుపూర్తిచేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్ళు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యాలయం చేరారు. 1915లో ఎం.ఏ. 1916లో పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించారు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ల తర్వాత "ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా" అను పేరుతో ప్రచురించబడినది. 1917 లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చారు. అప్పటికాతని వయస్సు 27 ఏళ్లు. అస్పృశ్యుడొకడు అంతగొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించింది. మహారాజాగారి మిలిటరీ కార్యదర్శి అయ్యాడు. కాని ఆఫీసులో నౌకర్లు కాగితాలు ఆయన బల్లపై ఎత్తివేసేవారు! కొల్హాపూర్ మహారాజు సాహూ మహరాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుండేవాడు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రిక సంపాదకత్వం వహించారు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్–అట్–లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని ఆఫీసు జవానులు కూడా ఈయనను అస్పృశ్యుడుగా చూచారు. 1927లో మహద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహద్ చెరువులోని నీటిని త్రాగుటకు వీలు లేకుండ ఉండేది,అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేదు. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు: తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండడు. 'అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశారు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో తెలుస్తుంది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. అంబేద్కర్ ను సాదరంగా ఆహ్వానించాడు కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడైన బ్రాహ్మణుడైన పలాయ శాస్త్రి. ఆ ఉత్సవాలలో ప్రసంగిస్తూ అంబేద్కర్ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నారు. 1927 డిసెంబర్ 25న అంబేద్కర్ 'మనుస్మృతి'ని బహిరంగంగా కాల్చటం మరో సంచలనం కల్గించింది. ఆ విషయంగా మాట్లాడుతూ సవర్ణ హిందువుల దృష్టిని బలవంతాన ఆకర్షించడానికి అపుడపుడు అలాంటి తీవ్ర చర్యలు అవసరమవుతాయన్నారు. అంతేకాదు, మనుస్మృతి లోని అన్ని భాగాలు నిందనీయాలు కావు అన్నారు. 1931లో రెండవ రౌండ్ టేబిల్ సమావేశ సన్నాహాల సందర్భంగా అంబేద్కర్ గాంధీజీని కలుసుకున్నారు. "ఏ దేశంలో లేదా ఏ మతంలో తమను కుక్కలకన్నా, పిల్లులకన్నా హీనంగా చూస్తున్నారో అదేశాన్ని గురించి తానే విధంగాను భావించలేను అంటూ గాంధీజీ, 'ఐ హేవ్ నో హోమ్ ల్యాండ్'"అని చాటి చెప్పారు. ఆ తర్వాత రౌండుటేబుల్ సమావేశాలకు లండన్ వెళ్లారు. 1932లో బ్రిటీష్ ప్రభుత్వం కమ్యూనల్ అవార్డును ప్రకటించింది. దాని ప్రకారం అస్పృశ్యులకు ప్రత్యేక స్థానాలు లభించాయి. ఎరవాడ జైలులో వున్న గాంధీజీ నిరాహారదీక్ష ప్రారంభించారు. "మహాత్ములు వస్తుంటారు. పోతుంటారు. అంటరాని వారు మాత్రం అంటరాని వారుగానే వుంటున్నారు." అన్నాడు అంబేద్కర్. కొన్ని సంవత్సరాలు అస్పృశ్యతా నివారణ కోసం దళిత జాతుల హక్కుల కోసం పోరాటం సాగించాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం రావటం, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగ అంబేద్కర్ విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. టి.టి కృష్ణమాచారి (కేంద్రమంత్రి) ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమింపబడిన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదు, అన్నారు. అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది. కేంద్ర మంత్రి మండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబర్ లో మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1956 అక్టోబర్ 14న నాగ్ పూర్ లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించారు. గాంధీజీతో అనేక విషయాలలో భేదించినా తాను మతం మారదలచుకున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయినదానినే ఎన్నుకుంటానని, బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నారు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు వూపిరిపోసింది. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు. అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశారు. 1988లో విపి సింగ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశంలో నిజమైన రత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తించి ఆయనకు మరణాంతరం భారతరత్న అవార్డు ప్రకటించి గౌరవించింది.

## మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను తిరుపతి నగర ప్రజలందరూ

# సద్వినియోగం చేసుకోవాలి


- జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్
- క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా.. మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు
- తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- ప్రతి ఒక్కరు మానసిక, శారీరక దృఢత్వం కోసం క్రీడల వైపు ఆసక్తి చూపాలి
- శాప్ చైర్మన్ రవి నాయుడు
- నగరపాలక సంస్థ నుంచి క్రీడాకారులకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుంది.
- నగర పాలక కమిషనర్ మౌర్య





**తిరుపతి :** తిరుపతి నగర ప్రజలందరికి మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని, నగర ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ డా .ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక ఇందిరా మైదానం నందు ఇండోర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య, రవినాయుడు తో కలిసి జిల్లా కలెక్టర్ శిలాఫలకం గావించి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తిరుపతి నగర ప్రజలందరికి కోసం మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. సుమారు రూ. 8.80 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో ఇండోర్ స్టేడియం నిర్మించడం జరిగిందన్నారు. ప్రజలకు క్రీడాకారులకు పలు రకాల క్రీడలను అందుబాటులోకి తీసుకొని రానున్నామని శుభ పరిణామమని తెలిపారు. ఈ ఇండోర్ స్టేడియం నందు బాస్కెట్ బాల్ , వాలీబాల్ షటిల్ వంటి క్రీడలతో పాటు ఇండోర్ క్రీడలు అందుబాటు లోకి వచ్చాయని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ నందు రెండు బ్యాడ్మింటన్ కోర్టులు, వాలీబాల్, బాస్కెట్ బాల్ కోర్టులు ఉంటాయని అన్నారు, మొదటి అంతస్తు నందు రెండు టేబుల్ టెన్నిస్ కోర్టులు, రెండు క్యారమ్ బోర్డులు, ఒక ఎయిర్ హాకీ, ఒక పూల్ టేబుల్ కోర్టులు, రెండవ అంతస్తులో జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను శాసనసభ్యులు, శాప్ ఛైర్మన్, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈరోజు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. నిరంతరాయంగా తిరుపతి ప్రజలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు ఎల్లప్పుడూ క్రీడలు నిర్వహణ జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కావున ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ... క్రీడాకారులను ప్రోత్సహించే దశగా మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను తిరుపతి ప్రజలకు అందరికీ అందుబాటులోకి తీసుకొని రావడం జరిగింది అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో తిరుపతి ఆధ్యాత్మిక నగరానికి స్మార్ట్ చేసిన తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. 2018–19 సంవత్సరంలో ఇండోర్ స్టేడియం కు అనుమతులు రావడం జరిగిందని తెలిపారు. ఆ రోజే ఇండోర్ స్టేడియం మంజూరు చేసిన పనులు పూర్తి అయి పూర్తిస్థాయిగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం, తిరుపతి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం సంతోషంగా ఉందని తెలిపారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో బాస్కెట్ బాల్, టెన్నిస్, వాల్ బాల్ వంటి వంటి ఆటలను క్రీడాకారులకి అందుబాటులోకి తీసుకొని రావడం జరిగింది అని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి అభివృద్ధి పనులు, మున్సిపల్ నిధులతో తిరుపతి నగరలో గుంతలు లేని రోడ్ల లేని పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కావున తిరుపతి నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ను క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చాలని సంకల్పంతో ప్రతి ఒక్కరూ మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడల ఎంతో ముఖ్యమని వీటిపై ఆసక్తి చూపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయంతో నేడు తిరుపతి లోని క్రీడాకారులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈరోజు మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. తిరుపతి ని స్పోర్ట్స్ హబ్ గా మార్చాలని సంకల్పంతో తిరుపతి నగరం జాతీయ క్రీడలకు వేదిక కావాలని ఆలోచనతో స్టేడియం ఏర్పాటుకు రూపకల్పన జరిగిందని అన్నారు. ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, క్రీడల వైపు మొగ్గ చూపాలన్నారు. ఈ రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ మార్చేలా స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తుందని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో క్రీడాకారులు ప్రోత్సహించేందుకు ఈ మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఎంతో ఉపయోగపడుతుందని, క్రీడాకారులందరూ ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సద్వినియోగం చేసుకుని తిరుపతి ఖ్యాతిని దశ దిశలా చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ నుంచి క్రీడాకారులకు ఎప్పుడు ప్రోత్సాహం ఉంటుందని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో కలిసి వాలీబాల్, టెన్నిస్ ఆడి అందరిని ఉత్సాహపరిచారు.

## 7న జరిగే మెగా పెరంట్స్ మీటింగ్ ను విజయవతం చేయండి



నందవరం కస్తూరిబా గాంధీ స్కూల్ నందు 7వ తేదీన జరుగు మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవంతం చేయాలని విద్యార్థినీల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ శైలజ పిలుపునిచ్చారు.గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు.కస్తూరిబా స్కూల్ నందు శనివారం మెగా పేరెంట్స్ మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈకార్యక్రమానికి విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొనాలని కోరారు.అదేవిధంగా స్కూల్ పూర్వపు విద్యార్థినీలు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రసంగాలు,సాంస్కృతిక కార్యక్రమం, ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్న విద్యార్థినీల తల్లి ఈ ప్రోగ్రాంలో యాంకరింగ్ చేయొచ్చు అని చెప్పారు.అంతేకాకుండా విద్యార్థినీల తల్లిదండ్రులకు ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.పండగ వాతావరణంలా నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొని భాగ్యస్వాములు కావాలన్నారు.

## కాంగ్రెస్ హామీలు - 6 గ్యారంటీలు, 66 మోసాలపైన చార్జిషీట్ తో ఎమ్మార్వోకు బీజేపీ నాయకుల వినతి పత్రం



**చొప్పదండి** కరీంనగర్ జిల్లా గంగాధర మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం గంగాధర మండల ఎమ్మార్వోకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 420 మాటలతో అర్థం కాని 66 వాగ్దానాలతో 6 గంట గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను సబ్బండ వర్గాలను కర్షక కార్మిక రైతు విద్యార్థి మరియు యువకులను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దదెక్కడానికే లక్ష్యంగా చేసుకొని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసి నేటికి సంవత్సరం గడుస్తున్నా సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను మరిచి మతిమరుపు రాజకీయాలను చేస్తూ నేడు కేసీఆర్ను ప్రభుత్వాన్ని మించి ప్రజలను మోసం చేయడం దురదృష్టకరమని అన్నారు. గంగాధర మండల లో నేటి ఎమ్మెల్యే తో పాటు ఆనాటి పీసీసీ అధ్యక్షుడిగా నేటి ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి మరియు నాయకులు గంగాధర మండలంలో విద్యార్థులకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విద్యార్థులను మోసం చేయడం అలాగే నష్టపోతున్న రైతులకు పరిహారాలు ఇప్పిస్తామని చెప్పి ప్రజలను మోసం చేయడం అదేవిధంగా ప్రతి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు మరిచి కేవలం ప్రభుత్వాన్ని జోకే పని తప్ప అభివృద్ధి పని పెట్టుకోలేదని విమర్శించారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే గారు ఆలోచించాలి నేటికీ మీరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలైన పనులని మర్చిపోకూడదని వారు ఎమ్మెల్యే గారికి సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చిన నిధులను మీరు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి అని తీర్చిదిద్దే ప్రయత్నం నియోజకవర్గంలో చేస్తున్నారని వారు. మీకు దమ్ముంటే రాష్ట్రంలో మీరు వంద రోజులలో చేస్తానన్న ఆరు గ్యారెంటీలను అమలు చేసి ఈరోజు నియోజకవర్గంలో వచ్చేసి 20% పెండింగ్ ఉన్న రైతు రుణమాఫీలను కావచ్చు మీరు హామీ ఇచ్చిన పదంగా 416 ఆసరా పింఛన్లు కావచ్చు మీరు హామీ ఇచ్చిన విధంగా పంట పండించిన ప్రతి రైతుకు అది ఏ వడ్ల గింజల అయినా కూడా బోనస్ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తూ. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా మేము కార్యక్రమాలు రైతులతో మరియు సబ్బండ వర్గాలతో చేస్తామని ప్రభుత్వానికి సూచించారు. అదేవిధంగా స్థానిక ఎంపీ మరియు కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వంలో తెలంగాణ అభివృద్ధి పైన దృష్టి పెట్టి వారి సహకారాలు తీసుకోవాలని కానీ మీరు మంత్రి పైన అనుచిత వాక్యాలు కాంగ్రెస్ నాయకులు కానీ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినేసాగర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి,యువమోర్చా జిల్లా కార్యదర్శి గుండారపు సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు బొమ్మకంటి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్,రేండ్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు సుద్దాల రవీందర్ రెడ్డి పెంచాల రాములు, ఎంపిటిసి బిజెపి సీనియర్ నాయకులు బాపు లచ్చయ్య,మాజీ ఉప సర్పంచ్ గాలి పెల్లి శ్రీనివాస్,కోల శ్రీనివాస్,దళిత మోర్చా మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర, యువ మోర్చా మండల అధ్యక్షులు దయ్యాల ప్రణయ్, మండల కిసాన్ మోర్చా నాయకులు కట్ల శ్రీనివాస్, దేశెట్టి రవి, శ్రీనివాస్, శ్రీకాంత్ ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శారీరక, మానసిక ఉల్లాసానికి

# క్రీడలు దోహదపడతాయి..

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం** క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో వసతిగృహాల విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, విజేతలకు, జ్ఞాపికలు బహుమతులను ప్రదానం చేసి విద్యార్థులను అభినందించారు.అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖీ ముచ్చటించారు. మీ అందరికీ అన్నగా చెప్పుతున్న అంటూ కలెక్టర్ మాట్లాడారు.. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలన్నారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో చదువు పైన శ్రద్ధ పెట్టి లక్ష్యం లో విజయం సాధించాలన్నారు. నేటి తరం విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనన్నారు. పాఠశాల స్థాయిలోనే బాలికలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రతిభను బయటి ప్రపంచానికి పరిచయం చేసేందుకు క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నాకు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంటే మక్కువ ఎక్కువని తెలిపారు. క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసునని కలెక్టర్ అన్నారు.క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. విజేతలకు పతకాలు అందజేసి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**తాండూర్** నేటి తరం యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు. గురువారం రోజున మాదారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని క్రీడా మైదానంలో టిపిఎల్ ప్రీమియర్ లీగ్ యాక్ష న్ పోటీలను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు.అంతరించిపోతున్న ఆటలను మర్చిపోకుండ ఉండేందుకు ఇలాంటి పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. చదువుతోపాటు ఆటల్లో కూడా తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని శ్రద్ధగా చదువుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కొనియాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడినవారు నిరుత్సాహపరకుండా విజయం వైపు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మైదం అనిల్ కుమార్, మాసాడి శశివర్ధన్, సాలిగామ శివ, అలీమ్ ఖాన్, మిట్ట వెంకటస్వామి, సహన కిరణ్,సల్మాన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్ర

## బద్వేల్‌లో ఓంకారం స్థాపన

**బద్వేలు** బద్వేలు టౌన్ అనంతగిరి నందు ఓంకారం స్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జనవరి 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభ జరుగుతున్న దృష్ట్యా అందుకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం బద్వేలు ఖండ హైందవ శంఖారావం కన్వీనర్ కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ వెంకట సుభాష్ కుమార్ మాట్లాడుతూ 2025 జనవరి 5వ తేదీన విజయవాడలో జరగబోవు హిందూ ఆలయాలపై ప్రభుత్వ పెత్తనం నుండి విముక్తి చేయాలని, సనాతన హిందూ ధర్మరక్షణ కొరకు ప్రత్యేకమైన బోర్డు ఏర్పాటు చేయాలని, హిందూ ఆలయాలలో అన్యమతస్తులను తొలగించాలని, తిరుమల, శ్రీశైలం, అన్నవరం, విజయవాడ, శ్రీకాళహస్తి లాంటి ప్రధాన ఆలయ ప్రాంగణములో భక్తుల సౌకర్యార్థం అమ్మే పూజా సామాగ్రి షాపులు, హోటళ్ళు, వసతి గృహాలు మొదలైనవి హిందువులకు మాత్రమే టెండర్లు వేసి ఇవ్వాలని, భక్తుల మనోభావాలు దెబ్బతీయకుండా ప్రభుత్వం ఆధ్వర్యములో పూజలు, దర్శనాలు, ప్రసాద వితరణ జరగాలని, దేవాలయ భూములకు రక్షణ కల్పించాలి, అక్రమంగా కాజేసిన అన్యాక్రాంతం అయిన భూములను తిరిగి సంభదిత దేవాలయాలకు అప్పగించే భాధ్యత కొరకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలని, ఆలయ కమిటీ సభ్యులలో అన్యమతాస్తులని నియమించరాదని మొదలైన ప్రధాన డిమాండ్లతో హైందవ శంఖారావం పేరుతో రాష్ట్రములోని హిందూ సంఘాల ఆధ్వర్యములో పార్టీలకు అతీతంగా గొప్ప బహిరంగ సభ జరుగుతున్న దృష్ట్యా కార్యవర్గంతో పాటు, గౌరవ జట్టు సభ్యులు బిజెపి ఆర్ఎస్ఎస్ విహెచ్పి ఎస్ ఎస్ ఎఫ్ ఏబీవీపీ, భజరంగ్ దళ్, ఆలయ అర్చక సమాఖ్య కమిటీ, ఆలయ ధర్మకర్తల కమిటీ, వినాయక ఉత్సవ కమిటీ, విగ్రహ, అన్ని ఆలయాల నిర్వహణ కమిటీ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బద్వేలు ఖండ సంఘచాలక్ సి.రామకోటి రాజు, ఓంకారం స్థాపన గౌరవ కమిటీ సభ్యులు, బద్వేలు బద్దెన కళాపీఠం అధ్యక్షులు, గంగసాని సాంబశివారెడ్డి, గురుస్వామి బలపనూరు శంభూ ప్రసాద్, ఆర్య వైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కుప్పం వెంకట సుబ్బారావు, ఫ్రెండ్స్ సేవ సంఘం అధ్యక్షులు లాయం యోగా రాయల్, హిందూ సంఘాల నాయకులు కటారి రామయ్య, వాయలేటి సూర్య నారాయణ, చింతంరెడ్డి రామచంద్రా రెడ్డి, సి.వి. నాగేశ్వర రావు, బలిజ సంఘం ఉపాధ్యక్షులు పెరుగు వెంకటయ్య, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, వూరిబిండి జయారామి రెడ్డి, వర్తక సంఘం నాయకులు జయ మరియు ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ కనుమళ్ల సత్య నారాయణ శర్మ పాల్గొన్నారు.

## విద్యా పరంగా వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలి

**- విద్యాశాఖ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**బద్వేలు** 2024-25 టెన్త్, ఇంటర్, డిగ్రీ ఆకాడమిక్ ఫలితాల్లో.. 100% ఉత్తీర్ణతను పెంపొందించి.. విద్యాశాఖలో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో పరీక్షా ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. విద్యాసంస్థల్లో విద్యాభివృద్ధి, ఉత్తీర్ణత శాతాన్ని శాతాన్ని పెంచే దిశగా కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించడంలో పాటు.. వారిలో మానసిక వికాసం, నైపుణ్య, నైతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం.. పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి.. విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య సామర్థ్యం, ఎత్తు, బరువు ప్రమాణాలను.. ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంతో పాటు కౌమార బాలికల పర్సనల్ కేర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అన్ని రకాలైన మౌళిక సదుపాయాలతో పాటు అధునాతన సదుపాయాల కల్పనలో ఎలాంటి కొరత లేకుండా చూడాలన్నారు. అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే.. రెండో విడతలో జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెండవ దశ నాడు-నేడు పనుల నిర్వహణలో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలన్నారు.పిల్లల్లో మానసిక వికాసం, సామాజిక స్పృహ పెంపొందించేలా.. ప్రతి రోజూ ప్రార్థనా సమయంలో విద్యార్థులకు సూక్తులు, వార్త విశేషాలు, జనరల్ నాలెడ్జ్ అంశాలను చదివి వినిపించాలన్నారు. అంతే కాకుండా పిల్లలచే పాఠాలు, పద్యాలు, సెమినార్స్, గ్రూప్ డిస్కషన్స్ నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా వారిలో.. భయం, బిడియం దూరం అవ్వడంతో పాటు.. పెంపొందుతాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న "డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం" ను జిల్లాలో సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. "తల్లికి వందనం" పథకాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అర్హులైన విద్యార్థులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలల్లో "మనబడి - మన భవిష్యత్తు" కార్యక్రమంలో భాగంగా.. మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలని.. అలాగే టెన్త్, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతాన్ని గణనీయంగా పెంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

ఈ విద్యా సంవత్సరం.. పది, ఇంటర్, డిగ్రీ పరీక్షలపై.. ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. త్వరితగతిన పదవ తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేసి.. రివిజన్ కూడా చేపట్టేలా విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలోనే వైఎస్ఆర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో.. డీఈవో మీనాక్షి, ఆర్ఐఓ ఉ డివిఎవో వెంకట సుబ్బయ్య, ఇంటర్మీడియట్ ఆర్జేడీ రవి, డిడి సోషల్ వేల్ఫేర్ సరస్వతి, ఎస్సి కార్పోరేషన్ ఈడీ బ్రహ్మయ్య, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్, విద్యాశాఖ, సమగ్ర శిక్ష, వేల్ఫేర్, విద్య, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**కర్నూలు** కర్నూలు నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు.కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఆవరణంలో 5 సోలార్ సిస్టం డిజిటల్ బ్యారికేడ్లను, 10 ఐరన్ బ్యారికేడ్లను, 50 నో పార్కింగ్ బోర్డులను, 2 ఆంప్లిఫైర్ లను ప్రారంభించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలనే సూచనలను ఈ డిజిటల్ బోర్డులతో తెలియజేస్తాయన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చెల్లమ్మ జర జాగ్రత్త అవగాహన సదస్సు

**కర్నూలు** స్థానిక ఆస్పరి నందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఓ చెల్లమ జర జాగ్రత్త అంశం పై సదస్సు నిర్వహించడం జరిగినది ఈ సదస్సు కు రవి అధ్యక్షత వహించి అదేవిధంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ట్రైనర్ డీఎస్పీ ఉషశ్రీ మేడం గారు, యూటీఎఫ్ జిల్ల అధ్యక్షులు జీవిత గారు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరసింహులు, మరియు విజేత కరస్పండెండ్స్ మల్లేష్,ధనలక్ష్మి వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న బాలికలు రక్షణ ఏలా కల్పించుకోవాలి అదే విధంగా సమాజంలో ఉన్నటువంటి బాలికలకు రక్షణ లో ఏ విధంగా పోలీసు వారు రాజ్యాంగం లో ఉన్న రక్షణ ఐపిసి సెక్షన్ ఉపయోగపడుతుందని అదేవిధంగా సమాజంలో మనవామృగాలు మధ్య సమస్యలు ఏర్పడినప్పుడు దేనికి భయపడవద్దని శక్తి గా ముందుకెళ్లాలని వారు మాట్లాడారు సమాజంలో మహిళలకు ఉన్నటువంటి వారి హక్కులను ఉపయోగించుకోవాలని అదేవిధంగా భవిష్యత్తు ఎలా తీర్చిదిద్దుకోవాలని సమాజంలో చాలా అవకాశాలుంటాయని కానీ దేనికి భయపడవద్దని ధైర్యంగా ముందుకు వెళ్లాలని వారు మాట్లాడటం జరిగినది. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు తరుణ్,మహేష్, మండల నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వట్టి మాటలు కట్టిపెట్టాలి

**కడప** విద్యాలయాల్లో శాంతి నెలకొల్పే దిశగా అడుగులు వెయ్యాలని కాంగ్రెస్ నేత తులసీ రెడ్డి అన్నారు.మంచి మార్గంలో పెట్టకుండా పక్క దారి పట్టించే ప్రయత్నం బీజేపీ చేస్తోందని,ఆకలి చావుల్లో 105వ స్థానంలో దేశం ఉందని,నిరుద్యోగులకు ఉపాధి లేకుండా పోయిందని,నగరాల్లో ఇళ్లకు చేరుకోవాలంటే గంటల తరబడి ప్రయాణించాల్సి వస్తోందని,విద్యా వ్యవస్థ నాశనం అవుతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. సూపర్ సిక్స్ అతిగతి లేదని,రాష్ట్రాన్ని గాలికి వదిలేసి పిల్లలను కనండి అని పిలుపు ఇవ్వడం దేనికి సంకేతమని,హోమ్ మంత్రి ఇల్లాఖలో బెల్ట్ షాప్ ఏర్పాటు లక్షల్లో పలికిందని,ఇప్పటికైనా చంద్రబాబు వట్టి మాటలు కట్టి పెట్టి గట్టి మేలు తలపెట్టే దిశగా అడుగులు వేయాలని అన్నారు.

## విద్యార్థులను చితకబాదిన లెక్చరర్లు

**ప్రొద్దుటూరు** దీప్తి జూనియర్ కాలేజ్ యాజమాన్యం నిర్వాహకం తల్లిదండ్రుల ఆగ్రహానికి గురైంది.ఇద్దరు ఇంటర్ విద్యార్థులను విచక్షణారహితంగా బాదిన ఫిజిక్స్ లెక్చరర్ .. విద్యార్థుల గాయాలకు పెయిన్ కిల్లర్ స్ప్రే కొట్టి పంపించిన కాలేజీ యాజమాన్యం.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు.. విద్యార్థి సంఘాలు దీప్తి జూనియర్ కాలేజీ వద్ద ఆందోళనకు దిగారు.

## నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- సిపిఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావ**

**చిలకలూరిపేట** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అండగా ఉంటుందని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు అన్నారు. గురువారం చిలకలూరిపేట పట్టణంలోని 21,25 వార్డుల పరిధిలోని పేదల నివేశన స్థలాల కోసం అర్జీలు స్వీకరించి, సచివాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి ,ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షల కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పేదలకు ఒక సెంటు స్థలము కూడా ఇవ్వకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు లేకుండా మోసం చేశారని మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాల్లోని పేదలకు రెండు సెంట్లు, గ్రామాల్లోని పేదలకు మూడు సెంట్లు, ఇంటికి స్థలం కేటాయించి ఇల్లు తామే స్వయంగా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చాలని వారు కోరారు. తాము చేసిన వాగ్దానాన్ని ప్రభుత్వం అమలు జరిపేంతవరకు దశల వారి ఆందోళనలు నిర్వహించేందుకు సీపీఐ సన్నద్ధం అయిందన్నారు. ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా ఇన్‌చార్జి షేక్ సుభాని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## ఏ1గా ఉండాల్సింది విక్రాంత్ రెడ్డి కాదు: జగన్ రెడ్డి

**- కాకినాడ పోర్టు వ్యవహారంలో ఆనం వెంకటరమణారెడ్డి ప్రెస్ మీట్**

**- జగన్ జేబుదొంగ అని అప్పుడే చెప్పామని వెల్లడి**

**- కేవీ రావును బెదిరించడం వెనుక జగన్ ఉన్నాడని ఆరోపణ**

**విజయవాడ** కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి రూ. 2 వేల కోట్ల విలువైన కాకినాడ సెజ్ భూములను రూ.12 కోట్లకు, కాకినాడ సీ పోర్టులో రూ. 2,689 కోట్ల విలువైన షేర్లను రూ. 494 కోట్లకే కొట్టేసిన వైసీపీ దోపిడీ ముఠా... వారి వెనుక ఉన్న జగన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని... వాస్తవాలను బయటపెట్టాలని... ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

### అప్పుడు మా మాట ఎవరూ నమ్మలేదు!

జగన్ రెడ్డి జేబుదొంగ అని అనాడే చెప్పాం. మా మాట నాడు ఎవరూ నమ్మలేదు. నేడు ఏకంగా సీఐడీ ఛార్జ్ షీట్ ఓపెన్ చేసింది.?

కాకినాడ సెజ్ విస్తీర్ణం 8,320 ఎకరాల్లో ఉంది. ఈ సెజ్ పై జగన్ రెడ్డి కళ్లు పడ్డాయి. వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి, లిక్కర్ స్కాంలో జైల్లో ఉండి వచ్చిన శరత్ రెడ్డి, విజయసాయిరెడ్డిలతో కలిసి బెదిరింపులకు దిగారు. దీంతో కేవీ రావు ఫిర్యాదుపై వారి పేర్లను ఛార్జ్ షీట్ లో పెట్టారు. కత్తులు, గన్నులు పెట్టి నాడు షేర్లు, భూములు కొట్టేసేందుకు కేవీరావును బెదిరించారు.కాకినాడ డీప్ సీ పోర్టును కైవసం చేసుకోవడానికి... శ్రీకాంత్ రెడ్డి, శరత్ రెడ్డిని జగన్ రెడ్డి రంగంలోను దింపి పీకేఎఫ్ శ్రీధరన్ సంతానం అనే ఆడిట్ సంస్థ, క్రోల్ ఇండియా అనే ఆడిట్ సంస్థలతో 28 రోజులు అక్రమ ఆడిట్ చేయించి.. ప్రభుత్వానికి రూ. 1000 కోట్లు కట్టాలని కేవీ రావును బెదిరించారు.

ఒకే కంపెనీని ఇద్దరు కన్సెల్టెంట్లతో ఆడిట్ చేసి ఒత్తిడి తెచ్చారు.రూ. 1000 కోట్లు కట్టకుంటే కేసులు పెడతామని బెదిరించి సీ పోర్టులో వాటాల బదిలీకి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోర్టును స్వాధీనం చేసుకుంటామని భయపెట్టారు. షిప్పింగ్ ఏజెంట్ లను కూడా భయపెట్టారు. చివరకు కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి 41% శాతం వాటాను కొట్టేశారు. అసలు చెన్నై నుండి ఆడిటర్లు ఇక్కడకు వచ్చి ఆడిట్ చేయడం ఏంటి? ఏపీలో ఆడిటర్ లు లేరా? ప్రభుత్వం ఆడిట్ చేయవచ్చు కదా అని అన్నారు.ఈ కేసులో ఎఫ్ఐఆర్ లో ఏ1 గా ఉండాల్సింది విక్రాంత్ రెడ్డి కాదు... జగన్ రెడ్డి. కర్త కర్మ క్రియ అన్ని కూడా జగన్ రెడ్డినే. డీజీపీ, సీఐడీ దీన్ని గుర్తించి జగన్ రెడ్డిని ఏ1 గా నమోదు చేయాలి... అని ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.

## తుక్కుగూడ ఔటర్పై జబర్దస్త్ కమెడీయన్ ఆటో రాంప్రసాద్కి ప్రమాదం

**హైదరాబాద్** జబర్దస్త్ కమెడియన్ ఆటో రాంప్రసాద్కు ఆటో ఢీకొన్న ప్రమాదంలో స్వల్ప గాయాలు అయయి. సడన్ బ్రేక్ వెయ్యడంతో ప్రమాదం జరిగింది. రాంప్రసాద్ కారు ఒకక్కసారిగా ఆగడంతో వెనకాల వస్తున్న ఆటో ఢీకొట్టింది. దాంతో అయన కారు ముందున్న వాహనాన్ని ఢీకొంది.

## తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు బిగ్ షాక్

**- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బిజెపి నేత, మాజీ ఎంపీ సోయం బాబురావులు కాంగ్రెస్ లో చేరిక**

**హైదరాబాద్** తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు షాక్ తగిలింది. ఆ రెండు పార్టీల నుంచి కీలక నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం నాంపల్లిలోని గాంధీ భవన్ లో బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బిజెపి నేత, మాజీ ఎంపీ సోయం బాబురావులు కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా వారికి పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ హస్తం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాగా, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొంతమంది తమతో టచ్ లో ఉన్నారని, త్వరలోనే కాంగ్రెస్ చేరబోతున్నారని ఇటీవల పలువురు మంత్రులు చెప్పిన సంగతి తెలిసిందే. దీంతో త్వరలోనే కాంగ్రెస్ లో మరిన్ని చేరికలు ఉండే అవకాశం ఉంది.

## తిరుమలలో టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయం ప్రారంభం

**తిరుమల** తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయాన్ని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు గురువారం ప్రారంభించారు.ఇటీవలే చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చిన్నపాటి మరమ్మతులు చేయడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దంపతులకు పండితులు వేదాశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవోశ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు శాంతా రామ్, డిప్యూటీ ఈవోలు లోకనాథం, హరీంద్రనాథ్,శ్రీ భాస్కర్, వీజీవో శ్రీ రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు

**- మంత్రి నాదెండ్ల**

**విశాఖపట్నం** పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులను సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు.

అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## గన్నవరం విమానాశ్రయంలో తుపాకీ కలకలం



**గన్నవరం** గన్నవరం విమానాశ్రయంలో భద్రతా సిబ్బంది చేసిన తనిఖీల్లో ఓ యువకుడి దగ్గర ఓ తుపాకీతో పాటు రెండు బుల్లెట్లను గుర్తించారు. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఓ ప్రైవేటు యూనివర్సిటీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నట్టుగా గుర్తించారు. గన్నవరం నుంచి ఢిల్లీ వెళ్తున్న సదరు విద్యార్థిని భద్రతా సిబ్బంది అనుమానించి తనిఖీ చేశారు. అతని వద్ద బుల్లెట్లు, తుపాకీ లభించడంతో వెంటనే అతడిని గన్నవరం పోలీసులకు అప్పజెప్పారు. దీంతో అతడు ఎవరు, తుపాకీని తనతో తీసుకువెళ్లాల్సిన అవసరం ఏంటనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## సాయం అందించనందుకు కేరళలో రాజ్ భవన్ ముట్టడి



**తిరువనంతపురం:** వాయ్ నాడ్ జిల్లా లో కొండచరియలు విరిగిపడి బాధితులైన వారి పునరావాసం కోసం 'ఫెడరల్ ఎయిడ్' నిరాకరించినందుకుగాను వందలాది లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్(ఎల్ డిఎఫ్) కార్యకర్తలు కేరళవ్యాప్యంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వైపు మార్చ్ చేశారు. రాజ్ భవన్ ను ముట్టడించారు.తిరువనంతపురంలోని రాజ్ భవన్ వద్ద రాష్ట్రవ్యాప్త ఆందోళనను ప్రారంభించిన సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ ప్రసంగిస్తూ బిజెపి నేతృత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వం ఇప్పటికీ నిర్వాసితులైన 2000 కుటుంబాలకు ఎలాంటి సాయం అందించలేదన్నారు. ప్రకృతి విపత్తు నుంచి బయటపడిన వారిని జనజీవనస్రవంతిలోకి తేడానికి వారికి సరైన సాయం అందించాలన్నారు.



# తెలంగాణ

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఓటింగ్

**అమలాపురం** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమ లాపురం లో ఉభయగోదావరి ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుండి ఉపాధ్యాయులు ఓటింగ్ ను ఉప యోగించుకుంటున్నారు.అమలాపురం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశా లలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ 60 లో మహిళలు ఓటర్లు ఎక్కు వక ఓటు హక్కు వినియోగించు కుంటున్నారు.పోలింగ్ స్టేషన్ వద్ద అమలాపురం పోలీస్ బారి బందో బస్తు ఏర్పాటుచేశారు

## బాధిత కుటుంబాన్ని కలుస్తాం..ఆదుకుంటాం

**- పుష్ప తొక్కిసలాటలో మహిళ మృతిపై బన్నీ టీం స్పందన**

**హైదరాబాద్** అల్లు అర్జున్ నటించిన 'పుష్ప ది రూల్' ప్రీమియర్ షో ప్రదర్శనలో భాగంగా సంధ్య థియేటర్ వద్ద బుధవారం రాత్రి తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఇందులో రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు శ్రీతేజ అస్వస్థతకు గురయ్యాడు. ఈ ఘటనపై తాజాగా అల్లు అర్జున్ టీమ్ స్పందించింది. ఇది నిజంగా దురదృష్టకరమని వర్ణించింది. బుధవారం రాత్రి సంధ్య థియేటర్లో జరిగిన ఘటన నిజంగా దురదృష్టకరం. ప్రస్తుతం శ్రీతెజ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మా బృందం ఆ కుటుంబాన్ని కలిసి అవసరమైన సహాయాన్ని అందజేస్తామని ప్రకటించింది.

## కనకమహాలక్ష్మికి మార్గశిర తొలిపూజ

**విశాఖపట్నం** భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి, ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారికి అత్యంత ప్రియమైన మార్గశిర గురువారంలో ఘనంగా తొలిపూజ నిర్వహించా రు. బుధవారం అర్ధరాత్రి నుంచి భక్తులు రాష్ట్ర వ్యాప్తంగా తరలివ చ్చారు. ఈమేరకు ఆలయ అధికా రులు, పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం తెల్లవారు జాము నుంచి అమ్మవారి దర్శనా నికి అనుమతించారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## పుష్ప 2' సినిమాలో రచ్చ లేపుతున్న డైలాగ్స్

**హైదరాబాద్** అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమాలో కొన్ని డైలాగ్స్ వైరల్ అవుతున్నాయి. "ఎవడ్రా బాస్? ఎవడికిరా బాస్?.. ఆడికి, ఆడి కొడుక్కి, ఆడి తమ్ముడికి కూడా నేనే బాస్", "అనంతపురంలో గుండు కొట్టిస్తా" అనే డైలాగ్ చక్కర్లు కొడుతున్నాయి. "నువ్వెంత పావలా వాటా గాడివి" అంటూ మరో డైలాగ్, మెగా ఫ్యామిలీని టార్గెట్ చేశారంటూ తీవ్ర చర్చలకు దారి తీసాయి.

## యోగా క్లాస్‌కు రాలేదని గుంజిళ్లు

**- ఆసుపత్రి పాలయిన విద్యార్థిని**

**ఏలూరు** బుట్టాయిగూడెం మండలం ఇప్పలపాడు ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థిని అస్వస్థతకు గురయింది. అయితే ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. యోగా క్లాసు కి రాలేదని జ్వరంతో ఉన్న విద్యార్థిని తో టీచర్లు గుంజిళ్ళు తియించారని సమాచారం. గుంజిళ్ళు కారణంగా తీవ్ర అస్వస్థతకు గురైన బాలికను బుట్టాయిగూడెం ఆసుపత్రి చికిత్స నిమిత్తం తరలించారు. బాలిక ఇప్పుడు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతుంది. స్కూల్ లో పరిస్థితి బాగోలేదని విద్యార్థులతో మరుగుదొడ్లు , అన్నం గిన్నెలు కడిగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. మధ్యాహ్నం వండిన భోజనం రాత్రి , రాత్రి వండిన భోజనం రేపు పెడుతున్నారని విద్యార్థిని తెలిపింది. తల్లిదండ్రులకి విషయం చెపితే విద్యార్థులను కొడుతున్నారని ఆరోపించింది

### తెలంగాణ సాంస్కృతిక

## సారధి కళాకారుల ప్రచారం




**జయశంకర్ భూపాలపల్లి :** ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రజా కళాయాత్ర తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ఓనపాకల కుమార్ నేతృత్వంలో గురువారం ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారాన్ని మహాదేవపూర్ మండలంలో ని చంద్రుపల్లి అన్నారం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నటువంటి ఆరు గ్యారెంటీ ల పైన ప్రజలకు అర్థమయ్యే విధంగా వారి ఆటపాట మాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచే విధంగా కార్యక్రమాన్ని చేపట్టారు కళాయాత్ర కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన ఏర్పడిందని ఈ సందర్భంగా డి.ఎస్.బి సాంస్కృతిక విభాగం మంథని డివిజన్ అధ్యక్షులు రాజ్ సదవల్ మాట్లాడుతూ మహాదేవపూర్ మండలంలో 17 వ రోజు చంద్రుపల్లి అన్నారం గ్రామాలలో పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాయాత్ర చేపట్టారు అని వారు అన్నారు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పై కళాజాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే అవగాహన కార్యక్రమం చేపట్టారు అని రాజ్ సదవల్ మాట్లాడారు ప్రభుత్వం ఆరు గ్యారంటీలను మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటగ్యాస్ 500 కే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంపు రైతు రుణమాఫీ రెండు లక్షలకు పైన ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నారు అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూపాలపల్లి జిల్లా టీం లీడర్ ఓనణపాకల కుమార్, సొదారి సురేందర్, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, చీకట్ల శంకర్, చిలుముల మధుబాబు, జాడి సుమలత, కాస స్వాతి, పులి రాధిక, సెగ్గం శిరీష, గడ్డం నాగమణి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## హ్యాండ్లూమ్ వాక్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి** ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా గురువారం రోజు పోచంపల్లి పట్టణంలో హ్యాండ్లూమ్ వాక్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పోచంపల్లి పట్టణంలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యాండ్లూమ్ వాక్ లో పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దమ్మున్న నాయకుడు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కుటుంబాలకు అండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు,అన్ని వర్గాలకు మేలుచేసే కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం చేస్తుందని అన్నారు.

## కార్యనిర్వహణాధికారిగా బాధ్యతల స్వీకరణ

**శ్రీశైలం** దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా నియమితులైన ఎం. శ్రీనివాసరావు గురువారం రోజు పరిపాలనా భవనములో అధికార బాధ్యతలను స్వీకరించారు.బాధ్యతల స్వీకరణకు ముందు వారు ఆలయములో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకుని పూజాదికాలను జరిపించుకున్నారు.అధికార బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రావడం తన పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానన్నారు. శ్రీస్వామిఅమ్మవార్లను సేవించుకునేభాగ్యం కలగడం తన శ్రీ భ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల కృపతో ఈ అవకాశం లభించడం అదృష్టమన్నారు. కార్యనిర్వహణాధికారిగా భక్తులకు సేవచేసే అవకాశం కూడా లభించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు.ప్రభుత్వం శ్రీశైలక్షేత్రాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ చంద్రబాబునాయుడుగారు, గౌరవ ఉపముఖ్యమంత్రివర్యుల శ్రీ పవన్ కల్యాణ్ గారు, గౌరవదేవదాయశాఖామాత్యులు శ్రీఆనం రామనారాయణరెడ్డిగారు, మానవ వనరుల అభివృద్ధిశాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ గారు, స్థానిక పార్లమెంట్ సభ్యులు శ్రీమతి శబరిగారు, స్థానిక గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డారాజశేఖరరెడ్డిగారు శ్రీశైలక్షేత్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నారన్నారు. వారి సూచనలలోనూ మరియు ఉన్నతాధికారులు, దేవస్థాన అర్చకస్వాములు, వేదపండితులు, ఇతర సిబ్బంది సహాయ సహకారాలతో శ్రీశైలక్షేత్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా తనకు పూర్తి సహకారాలు అందించి క్షేత్రాభివృద్ధికి పాటుపడాలని సిబ్బందికి సూచించారు.ముఖ్యంగా భక్తులకు తగిన వసతి, సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాదవితరణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ సిబ్బంది అందరు కూడా అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. రాబోయే జనవరిమాసంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలను, ఫిబ్రవరిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను, మార్చిలో ఉగాది మహోత్సవాలను నిర్వహించాల్సిఉందన్నారు. ఆయా ఉత్సవాల నిర్వహణకు ప్రణాళికబద్ధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. కాగా బాధ్యతల స్వీకరణ సందర్భంగా అర్చకస్వాములు, వేదపండితులు కార్యనిర్వహణాధికారి వారికి ఆశీర్వచనాలను అందించారు. పలువురు అధికారులు, సిబ్బంది శుభాభినందనలు తెలియజేశారు.

## కోల్ బెల్టులో దిగిన పి.ఆర్.ఓలు...

- **లోకల్ పాఠశాలలతో మూలకత్..**
- **అరచేతిలో స్వర్గం చూపించేలా ప్రచారాలు..**
- **తమ కళాశాలలో చేరితే బంగారు భవిష్యత్తు అంటూ మెప్పించే ప్రయత్నాలు..**
- **ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు.**

**గోదావరిఖని** తమ కళాశాల... స్టేట్ లోనే టాప్ వన్ పొజిషన్లో ఉంది ... ఉత్తమ ర్యాంకులు.. ఉత్తమ విద్యా బోధన కు పెట్టింది పేరు తమ కళాశాలనే... మీరు ఊ అనండి.. మీ పిల్లల బంగారు భవిష్యత్తు మా చేతుల్లో పెట్టండి... నార్మల్ టీచింగ్... ఏసీ టీచ్చింగ్ అంటూ రెండు విధాలుగా ఉన్నాయి... మీరు ఎంత తొందరగా అడ్మిషన్ అయితే అంతా మంచిది... అంటూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను బుట్టలో వేసుకునేందుకు పి ఆర్ ఓ లు రంగంలోకి దిగారు. హైదరాబాద్, విజయవాడ, హనుమకొండ, కరీంనగర్ తదితర ప్రాంతాలలోని కార్పొరేట్ కళాశాలలకు చెందిన పీఆర్వోలు ఎప్పటిలాగే గోదావరిఖని క్షేత్రంలో అడుగుపెట్టారు. ఇక్కడ సింగరేణి, ఎన్ టి పి సి, కేశ రాం, బి థర్మల్ తదితర భారీ పరిశ్రమలకు నిలయంగా ఉండడంతో పిల్లల చదువు కోసం ఎన్ని లక్షలు అయినా దరపోస్తారని ప్రగాఢ నమ్మకంతో ఆయా కళాశాలలకు చెందిన పీఆర్వోలు ప్రతి ఏటా ఈ ప్రాంతానికి వచ్చి విద్యార్థులను అడ్మిషన్ల పేరుతో బుట్టలో వేసుకోవడం అనవైతిగా వస్తుంది. తర్వాత అడ్మిషన్లు పూర్తయ్యాక పి ఆర్ ఓ లు పలాయనం చిత్తగిస్తారు. ఇక నగరాలకు వెళ్లి ఆయా కళాశాలలో చేరే విద్యార్థులకు చుక్కలు చూపించడం పరిపాటే. ఇప్పుడు కూడా అదే పరిస్థితి మొదలవబోతోంది. పదవ తరగతి పరీక్షలు పూర్తి కాగానే ఆయా ప్రాంతాల నుంచి పిఆర్వోలు ఇక్కడికి చేరుకొని ముందుగా నగరంలోని హై స్కూల్ యాజమాన్యాలతో ములక్కాత్ అవుతున్నారు. మీ స్కూలు నుంచి ఇంతమంది అడ్మిషన్లు ఇస్తే మీకు కూడా కమిషన్ ఇస్తామంటూ నజరాణాలు ప్రకటిస్తున్నారు. ఇక పాఠశాల యాజమాన్యం నుంచి విద్యార్థుల అడ్రస్సులు, చిరునామాలు తీసుకొని నేరుగా భారీ ఇండ్ల వద్దకే వెళ్లి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి.. తమ కళాశాలలో చేరితే మీ పిల్లల భవిష్యత్తు ఎంతో బాగుంటుందని, ఇప్పటివరకు తమ కళాశాల నుంచి ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లుగా స్థిరపడ్డారని మాయ మాటలు చెబుతూ తల్లిదండ్రులను పక్కదోవ పట్టిస్తుంటారు. అక్కడితో ఆగకుండా ప్రతిరోజు ఫోన్ చేస్తూ తమ కళాశాలలో చేరాలంటూ చివరకు ఎలాగోలా ఒప్పించి అడ్మిషన్ తీసుకొని వెళ్ళిపోతారు. తీరా కళాశాల ప్రారంభమయ్యాక చేసేదేమీ లేక పిల్లలను తీసుకువెళ్లి ఆ కళాశాలలో చేర్పించడం షరా మామూలే. ఇక అసలు డ్రామా ఇక్కడి నుంచే మొదలవుతుంది. అడ్మిషన్లు తీసుకున్న పిఆర్వోలు అక్కడ కనిపించరు. వాళ్ళు చెప్పిన ఆర్భాటాలు అక్కడ ఏ మాత్రం ఉండవు. పిల్లలను చేర్పించి వచ్చాక నెలరోజులు గడిచాక ఇక కళాశాల యాజమాన్యం నుంచి ఫీజులు పేరుతో వేధింపులు మొదలవుతాయి. అటు చూస్తే హాస్టల్ లో కూడా సరైన భోజనం ఉండగా పిల్లలు అనారోగ్యాల బారిన పడుతుంటారు. పోనీ విద్యార్థులను తీసుకొని వద్దామంటే టీసీలు ఇవ్వకుండా వేధిస్తుంటారు. గత్యంతరం లేక తల్లిదండ్రులు రెండేళ్లపాటు ఆ కళాశాల యాజమాన్యం వేధింపులను భరించాల్సి ఉంటుంది. మొదట చెప్పిన ఫీజుల కంటే తర్వాత అదనంగా మరింత ఎక్కువగా వసూలు చేస్తుంటారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే పిఆర్ఓ లను ముందుగా ఇక్కడనే అడ్డుకోవాలంటూ స్థానికులు కోరుతున్నారు.

## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం..



**జమ్మికుంట** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఉత్తర్వుల మేరకు గురువారం సామాజిక కరీంనగర్ జిల్లా జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, సూపరింటెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో వావిలాల ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఏఎన్ఎం లు మరియు ఆశాల ద్వారా వచ్చిన అర్హులైన 25 మంది మగవారికి కోత, కుట్టులేని ( ఎన్ ఎస్ వి) కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం జరిగింది ఆపరేషన్ల అనంతరం డాక్టర్ చందు డిప్యూటీ,డి ఎం ఒ హెచ్ ఓ, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న వ్యక్తులకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వారికి వివరంగా చెప్పడం జరిగింది. ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి డాక్టర్ చందు,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందు, డిప్యూటీ డిఎంహెచ్ఓ, హుజురాబాద్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, సూపరింటెంట్ సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంట, శ్యాం కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్‌లో చేరిన మాజీఎంపి సోయం బాపురావు



**హైదరాబాద్** గాంధీ భవన్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ పార్టీలోకి ఆహ్వానించారు. మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా స్వామ్య బద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకుంది. ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చాం. అర్హులకు ఇళ్లు అందడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం. పార్టీ ఫిరాయింపులకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం. గతంలో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నేతల్ని బెదిరింపులకు గురి చేసి పార్టీ ఫిరాయింపులకు పాల్పడింది. కొంతమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ తో టచ్ లో ఉన్నారు. కొంతమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం వుందని అన్నారు.

బాపు రావు మాట్లాడుతూ బీజేపీ కి రాజీనామా చేసి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి మీద నమ్మకంతో కాంగ్రెస్ లో చేరుతున్నా. సీఎం రేవంత్ రెడ్డి అద్భుతమైన పాలన అందిస్తున్నా రు. అన్ని మతాలకు నాకు సమానం.గతంలో చేసిన వ్యాఖ్యలు ఆవేశ పూరితంగా చేసినవి. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.

## బైకుతో రైలుకు ఎదురెళ్లి..

**నిజామాబాద్ :** నవీపేట శివారులోని దర్యాపూర్ రైల్వే గేట్ వద్ద యువకుని ఆత్మహత్య యత్నం కలకలం రేపింది. ఒక యువకుడు బైక్ పై రైలు కు ఎదురెళ్లాడు. గమనించిన గేట్ కీపర్ రైలును నిలిపివేయించాడు. పోలీసులు యువకున్ని అదుపులోకి తీసుకున్నారు. ఘటనలో రైలు అరగంట కు పైగా ఆగిపోయింది.

### జీహెచ్‌ఎంసి ముందు

## కాలనీ వాసుల అందోళన

**హైదరాబాద్ :** ఉప్పల్ లో అక్రమ కట్టడాలను జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సహిస్తున్నారని జిహెచ్ఎంసి ముందు సెవెన్ హిల్స్ కాలనీవాసులు ధర్నాకు దిగారు. కోర్టు కేసులో ఉన్న చర్చి స్థలంలో నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఉప్పల్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు జిహెచ్ ఎంసి కమిషనర్ ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.

## సంధ్యా ఎదురుగా విద్యార్ధి సంఘాల అందోళన

**హైదరాబాద్** హైదారాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ సంధ్య 70 ఎం ఎం థియేటర్ వద్ద పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో కు వచ్చి తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ , డివైఎఫ్ఐ, వీడియోస్ విద్యార్థి సంఘాలు ధర్నా కు దిగాయా. పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేసారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. సంధ్యా థియేటర్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. ప్రీమియర్ షోకు వచ్చి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సినీ హీరో అల్లు అర్జున్ పై కేసులు పెట్టాలని విద్యార్థి సంఘాల నేతల డిమాండ్ చేసారు. అరెస్ట్ చేసిన విద్యార్థి సంఘాల నేతలను అబిడ్స్ పోలీస్ స్టేషన్కు తరలించారు.

## ఉపాధి శిక్షణ కోర్సులకు అడ్మిషన్లు ఆహ్వానం




**సికింద్రాబాద్** తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ సెట్విన్ సీతాఫల్మండి శాఖ ఆధ్వర్యంలో యువతీ యువకులకు పలు ఉపాధి కోర్సులకు శిక్షణ అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీతాఫల్మండి శాఖ ఇన్చార్జి వై.అనిత తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెస్ ఆఫీస్, డిటిపి, ఎజీశ్రీశ్రీఎ, సీసీటీవీ, సెల్ ఫోన్ రిపేరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్ వన్ ఇయర్ డిప్లమా టీచర్ ట్రైనింగ్ తదితర కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు 10వ తరగతి,ఇంటర్ పాస్ అయి లేదా ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు గృహిణులకు ఇందులో శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 81 42 43 93 36 నంబర్ను సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు

## అల్లు అర్జున్ అభిమానుల హల్ చల్

**అదిలాబాద్** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సినిమా థియేటర్ల వద్ద పుష్ప-2 సందడి నెలకొంది. థియేటర్ల వద్ద అల్లు అర్జున్ అభిమానులు రద్దీ నెలకొంది.

ఈ సందర్భంగా సినిమా బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభిమానులు భారీ సంఖ్యలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. డీజే ముందు అల్లు అర్జున్ సినిమా పాటలపై ఫ్యాన్స్ నృత్యాలు చేస్తూ హంగామా చేశారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చారు. అంతకుముందు అల్లు అర్జున్ కటౌట్లకు పాలాభిషేకం చేశారు.

## పులుల సంచారంపై పుకార్లు వద్దు

**అదిలాబాద్** ఉమ్మడి జిల్లాలో గణనీయమైన అటవీ ప్రాంతం ఉన్నందున పులుల సంచారం ఉందని ఆదిలాబాద్ జిల్లా అటవీ శాఖాధికారి బాజీరావు పాటిల్ తెలిపారు. పులి సంచారం ఉంటే భయాందోళనకు గురికాకుండా వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పక్కనే ఉన్న మహారాష్ట్ర నుండి జిల్లాకు పులులు వస్తున్నాయని, ఇటీవల జరిగిన దురదృష్టకర ఘటనలు మినహా వాటి వల్ల ఎటువంటి హానీ లేదన్నారు. పులుల సంచారంపై పుకార్లు సృష్టించవద్దని కోరారు.

## ఎమ్మెల్యేకు చుక్కెదురు

**మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మురళి నాయక్ కు చేదు అనుభవం ఏర్పడింది. ఇనుగుర్తి మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే మురళి నాయక్‌పై స్థానిక కాంగ్రెస్ నేత విరుచుకుపడ్డారు. పార్టీ కోసం పని చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే మురళి నాయక్ షాక్‌కు గురయ్యారు. కాగా, గతంలో కూడా కాంగ్రెస్ నేతలు నెల్లికుదురు మండలంలో ఎమ్మెల్యే మురళి నాయక్‌ను అడ్డుకుని నీ అంతు చూస్తాం అని హెచ్చరించారు.

# మళ్లీ జనంలోకి జగన్

**విజయవాడ :** కూటమి ప్రభుత్వానికి రివర్స్ అటాక్ ఇవ్వడంలో, ఏమాత్రం ఆలస్యం చేయవద్దని అనుకున్నారో ఏమో కానీ, ఈసారి పెద్ద ప్లాన్ తో మీడియా సమావేశం నిర్వహించారు జగన్. ఈ సమావేశంలో ఉద్యమ బాట పట్టనున్నట్లు, తమ కార్యకర్తలపై నమోదైన కేసులపై న్యాయ పోరాటం సాగించనున్నట్లు జగన్ తెలిపారు.ఏపీలో జరిగిన ఎన్నికల్లో ఊహించని షాక్ తిన్న మాజీ సీఎం జగన్ ఇప్పుడిప్పుడే ఉద్యమబాటకు శ్రీకారం చుట్టారు. కేవలం 11 సీట్లు వైసీపీకి పరిమితం కాగా, క్యాడర్ కొంత ఆందోళన చెందింది. దీనితో పలు దఫాలుగా ఆయా జిల్లాల నాయకులతో జగన్ సమావేశాన్ని సైతం నిర్వహించారు. వైసీపీ సోషల్ మీడియాకు చెందిన కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేస్తున్న తరుణంలో, ఇటీవల మీడియా ముఖంగా జగన్ సీరియస్ అయ్యారు. అలాగే కూటమి ప్రభుత్వం అబద్దపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని, ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అయితే ప్రభుత్వం మాత్రం తన పని తాను చేసుకుపోతూ, పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది.కాగా జగన్ తాజాగా వైయస్ఆర్సీపీ ఉద్యమ బాట షెడ్యూల్ ను ప్రకటించారు. డిసెంబరు 11న రైతుల తరఫున వారి సమస్యల పరిష్కారానికి పోరాటం చేయనున్నట్లు, అందులో భాగంగా ర్యాలీగా వెళ్లి అన్ని జిల్లాల కలెక్టర్లకి వినతిపత్రం అందజేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంపై అన్యాయంగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని, దీనితో ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు తప్పవని జగన్ అన్నారు. కరెంట్ ఛార్జీల బాదుడే బాదుడుపై డిసెంబరు 27న ప్రజలతో ర్యాలీ నిర్వహించి, అన్ని జిల్లాల ఎస్ఈ, సీఎండీ కార్యాలయాల్లో వినతిపత్రం అందించే కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కొత్త ఏడాది జనవరి 3న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు సాగిస్తామని ప్రకటించారు.అన్ని జిల్లాల్లో వైసీపీ ఉద్యమబాట సాగుతుందని, వైసీపీ శ్రేణులు కార్యక్రమాలను విజయవంతం చేయాలని జగన్ పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ ను వైసీపీ కార్యకర్త పులి సాగర్ కలిసి రాజమహేంద్రవరంలో పోలీసులు తనపట్ల అమానవీయ రీతిలో ప్రవర్తించారని వివరించగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జగన్ హామీ ఇచ్చారు. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని పార్టీ నేతలకు జగన్ సూచించారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదైన కేసులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని జగన్ వారికి హామీ ఇచ్చారు. ఏదిఏమైనా ఇక నుండి వైసీపీ ఉద్యమబాట పడుతుండగా, కూటమి నేతల రియాక్షన్ ఏవిధంగా ఉంటుందో వేచిచూడాలి.

# ఇరిగేషన్ ప్రాజెక్టులపై సర్కార్ దృష్టి

**విజయవాడ :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన పునరావాసం, పరిహారం, భూసేకరణల కోసం ప్రభుత్వం రూ. 996 కోట్లను విడుదల చేసింది. 2026నాటికి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలా, 2027 నాటికి నిర్మాణం పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు మంత్రి నిమ్మల తెలిపారు. డిసెంబర్ రెండోవారంలో ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. అదేరోజు పోలవరం నిర్మాణానికి సంబంధించిన టైమ్ షెడ్యూల్ ను కూడా విడుదల చేయనున్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఒక రోజు గానీ, ఒక గంట గానీ వృథా కాకూడదని సీఎం చెప్పారని మంత్రి వివరించారు. 10 రోజుల్లో మరింత క్లారిటీ తీసుకుని షెడ్యూల్ తయారు చేయడం జరుగుతుందన్నారు.పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణకు సంబంధించిన రూ.996 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేసేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోలవరం ప్రాజెక్టు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని మంత్రి వివరించారు. పోలవరం విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలకు సంబంధించి చత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాలతో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని కచ్చితంగా పోలవరం ఫలాలు రాయలసీమ, ఉత్తరాంధ్రలకు కూడా అందిస్తామన్నారు.

**హంద్రీ-నీవా:** రాయలసీమకు లైఫ్ లైన్ వంటి హంద్రీ-నీవా ప్రాజెక్టును గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.5 కూడా కేటాయించలేదని ఆరోపించారు. హంద్రీ-నీవాను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ నెలలో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. హంద్రీ-నీవా ప్రధాన కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు మొదలుపెడతామన్నారు. డిసెంబర్-జనవరి నెలల్లో హంద్రీ-నీవా పనులు ప్రారంభిస్తారు.

**చింతలపూడి:** 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు అందించే బహుళార్థక ప్రాజెక్టు చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్ కు రూ.73 కోట్ల పెనాల్టీ విధించారని గుర్తు చేశారు.

3 నెలల్లో అనుమతులు తీసుకోవాలని చెప్పినా, పట్టించుకోకపోవడంతో 3 సంవత్సరాలు ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయన్నారు. దీంతో చింతలపూడి ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసేశారన్నారు.

**వెలిగొండ:** ప్రాజెక్టుల విషయంలో గత ఐదేళ్లు పాలకులు మొద్దు నిద్రపోయారని, అవాస్తవాలు-అసత్యాలు వెల్లడించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి వాస్తవ పరిస్థితిని సమీక్షించారని, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.3 వేల కోట్లు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి తీసుకొచ్చారన్నారు. 2024 ఎన్నికల సమయంలో రైతులను కూడా దగ్గరకు రానీయకుండా ప్రాజెక్టును అంకితం చేస్తున్నామని అసత్య ప్రచారాలు చేశారన్నారు. 2026 జూన్ కల్లా వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

**వాటర్ పాలసీ:** తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలకు పెద్దపీట వేసేలా.. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ తాగునీరందించేలా వాటర్ పాలసీ తీసుకురావడం జరుగుతోందన్నారు. ఇటీవల వర్షాలు, వరదలు వచ్చినప్పుడు 11 వేల టీఎంసీలు నీళ్లు రాష్ట్రానికి వచ్చినా వాటిలో 954 టీఎంసీలు మాత్రమే వాడుకున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలన్నా లక్ష్యంతో.. వరదలొచ్చినా, కరువు కాటకాలొచ్చినా రాష్ట్రాన్ని కాపాడాలన్న ముందుచూపుతో వాటర్ పాలసీ తీసుకురావడం జరుగుతోందన్నారు.

**నదుల అనుసంధానం:** ఆర్థిక సమస్యలు ఎన్ని ఉన్నా .. సవాళ్లెన్ని ఎదురైనా గోదావరి - కృష్ణా - పెన్నా నదుల అనుసంధానం పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని గోదావరి - కృష్ణా - బనకచర్ల ప్రాజెక్టు ఇదొక గేమ్ ఛేంజర్ అని స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలో కలుస్తున్న వరద జలాలను మళ్లించి ప్రతి ఎకరాకూ సాగునీరందించాలంటే నదుల అనుసంధానం జరగాల్సిందేనన్నారు. రాష్ట్రం రూపు రేఖలు మార్చే నదుల అనుసంధానాన్ని 2-3 ఏజెన్సీలతో తక్కువ ఖర్చుతో చేపట్టేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# రంగంలోకి సీఐడీ..

## - రేషన్ బియ్యం లెక్క తేల్చేస్తారా

**కాకినాడ :** కాకినాడ పోర్టులో రైస్ పట్టుబడింది. ఆ తర్వాత జీవీరావు పేరు బలంగా వినిపిస్తోంది. ఇంతకీ జీవీరావు అలియాస్ కర్నాటి వెంకటేశ్వరారావు ఎవరు? కాకినాడ సీ పోర్టు మాజీ యజమాని.కాకినాడు పోర్టుకు సంబంధించి 1999లో ప్రభుత్వంతో ఓ ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత పోర్టు నిర్మాణం మొదలైంది. కాకినాడఇన్ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్ పేరు మీద నడిచింది. ఈ మొత్తానికి కేవీరావు దగ్గరుండి చూసుకున్నారు. భూమి సేకరణ, నిర్మాణం వరకు అన్నీ తానై నడిపారు. కాకినాడ సీ పోర్టుకు సంబంధించి 2001 నుంచి 2019 వరకు ఎలాంటి సమస్య రాలేదు.టీడీపీ అధినేత చంద్రబాబుకు జీవీ రావు సన్నిహితంగా ఉంటారన్న అనుమానం వైసీపీ నేతలకు వచ్చింది. కాకినాడ సీ పోర్టు అంశంలో కేవీరావు-శరత్ చంద్రారెడ్డి మధ్య ఎలాంటి వివాదాలు లేవు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే కాకినాడ పోర్టులో జరిగిన లావాదేవీలపై విచారణకు ఆదేశించింది.స్పెషల్ ఆడిట్ పేరుతో ఫాల్స్ క్లయిమ్ చేసినట్టు ఆరోపణలు చేసింది. ఈ క్రమంలో జీవీరావుకు 1,000 కోట్ల రూపాయల పెనాల్టీ విధించింది అప్పటి వైసీపీ సర్కార్. అరెస్ట్ వారెంట్లు ఇష్యూతోపాటు ఆస్తుల జప్తు, పోర్టు స్వాధీనమంటూ అధికారం యంత్రాంగాన్ని మోహరించింది. ఇలా రకరకాలుగా కేవీరావు ఫ్యామిలీని బెదిరించారు అప్పటి వైసీపీ పాలకులు.కాకినాడ సీ పోర్టును అరబిందోకు రాసి ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారట అప్పటి పాలకులు. అందుకు జీవీరావు ససేమిరా అనడడంతో ఓ రేంజ్‌లో టార్చర్ చేశారట. చివరకు రాత్రికి రాత్రి సంతకాలు చేయించుకుని మెడ పట్టుకుని బయటకు గెంతేశారు. పోర్టు విషయంలో ఆయన దగ్గరున్న 41 శాతం షేర్లను బలవంతంగా తీసుకున్నారట.షేర్లను జీవీరావు అమ్మిన సందర్భం ఎక్కడా రాలేదు. పోర్టుకు సంబంధించి దాదాపు 2 కోట్ల 15 లక్షల షేర్లు ఉన్నాయి. మార్కెట్లో వాటి విలువ అక్షరాలా 1600 కోట్ల రూపాయలన్నమాట. ఒక్కమాటలో చెప్పాలంటే కాకినాడ సీ పోర్టును ఆయన నుంచి బలవంతంగా లాక్కున్నట్లు తెలుస్తోంది.జీవీ రావు నుంచి పోర్టు కొనుగోలు చేసినట్టు రికార్డుల్లో ఎక్కడా కనిపించలేదు. కాకపోతే షేర్లు మాత్రం టాన్స్‌ఫర్ అయినట్టు కనిపిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం వేసిన 1000 కోట్ల పెనాల్టీ చివరకు 10 కోట్లకు చేరింది. ఆ మొత్తాన్ని అరబిందో కంపెనీ చెల్లిందా లేదా అనేది తెలీదు.కాకినాడ సీ పోర్టు విషయంలో మరో రెండు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. 75 కిలోమీటర్లు పరిధిలో రెండు పోర్టులు ఒకరి చేతిలో ఉండకూడదనేది చట్టం చెబుతోంది. దాన్ని రద్దు చేసి సీ పోర్టును అరబిందోకు అప్పగించినట్టు కనిపిస్తోంది.ఇదిలావుంటే కాకినాడ సీ పోర్టుకు దగ్గరలో మరొకటి ఉంది. కాకినాడ గేట్ వే పోర్టు ఉండేది. దాన్ని జీఎంఆర్ నిర్వహించేది. దీని పేరిట 1500 ఎకరాలు భూములు ఉండేవి. అలాగే కాకినాడ సెజ్ పేరిట 5600 ఎకరాలు ఉండేవి. కాకినాడ గేట్ వే పోర్టు, కాకినాడ సెజ్‌లను అరబిందో కొనుగోలు చేసింది. మూడింటిని అరవిందో కంపెనీకి వచ్చేలా అప్పటి వైసీపీ సర్కార్ పావులు కదిపింది.కాకినాడ సీ పోర్టు విషయంలో మంగళవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. సీ పోర్టులో 41 శాతం వాటాను అరబిందో దక్కించుకోవడంపై సీఐడీకి ఫిర్యాదు చేసింది కాకినాడ పోర్టు యాజమాన్యం. వెంటనే చంద్రబాబు కేబినేట్ ఈ వ్యవహారాన్ని సీఐడీకి అప్పగించడం చకచకా జరిగిపోయింది. పోర్టు మార్పిడి వ్యవహారంలో ఇంకెన్ని విషయాలు బయటకు వస్తాయో చూడాలి.

# కొడుకు కోసం మళ్లీ పత్తిపాడు...

## - వైసీపీ నుంచి సీటు కోసం కర్చీఫ్

**రాజమండ్రి :** ముద్రగడ పద్మనాభం.. కాపు రిజర్వేషన్ ఉద్యమ నేతగా పేరు.. కాపులపై తనకే పేటెంట్ ఉన్నట్లు మాట్లాడుతుండటం ఆయన స్టైల్.. దశాబ్దకాలం ప్రత్యక్షరాజకీయాలకు దూరంగా ఉంటున్న ఆయన.. వైసీపీ లీడర్ అవతారమెత్తారు. వైసీపీకి కాపు సామాజికవర్గం మద్దతు కూడగట్టడానికి నానా పాట్లు పడ్డారు. ఆ క్రమంలో ఆయన చంద్రబాబు సహా పవన్‌కళ్యాణ్, చిరంజీవిలపై సంచలన వ్యాఖ్యలు చేసి విమర్శలు మూటగట్టుకున్నారు. పిఠాపురంలో పవన్‌ని ఓడించకపోతే తన పేరు మార్చుకుంటానని శపథం చేసి.. పద్మానాభరెడ్డిగా మారిపోయారు. అలాంటాయన తాజాగా తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారిందిప్పుడు.ముద్రగడ పద్మనాభం ..కాపు ఉద్యమ నేతగా తెగ హడావుడి చేశారు. మూడుసార్లు శాసనసభ్యుడిగా, ఒకసారి ఎంపీగా, రెండుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేసిన సీనియర్ పొలిటీషియన్.. గోదావరి జిల్లాల్లో బలమైన కాపు సామాజిక వర్గానికి పెద్దన్నగా వ్యవహరించడానికి నానా పాట్లు పడ్డారు. అలాంటి ముద్రగడ పద్మనాభం మాటంటే మాటే అని పలు సందర్భాల్లో నిరూపించుకున్నారు. పవన్ కళ్యాణ్ పిఠాపురంలో గెలిస్తే తాను పేరు మార్చుకుంటాను అని సవాల్ చేసి దానికి కట్టుబడి పద్మనాభరెడ్డి అని మార్చుకున్నారు.అంత పట్టుదల కలిగిన మనిషి అయిన ముద్రగడ ఇపుడు ఈ ఏజ్ లో ఈ స్టేజ్ లో తన పంతాన్ని పట్టుదలను వీడుతున్నట్లు కనిపిస్తున్నారు. ముద్రగడ పద్మనాభానిది సొంత నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు. ఆయన తండ్రి ముద్రగడ వీర రాఘవరావు 1962, 1967లలో ఇక్కడ నుంచే రెండు సార్లు పోటీ చేసి గెలిచారు. ఆయన మరణం తరువాత 1978లో ముద్రగడ ఇదే సీటు నుంచి జనతా పార్టీ అభ్యర్థిగా తొలిసారి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు.ఆ తరువాత ముద్రగడ పద్మనాభం టీడీపీలో చేరారు. 1983, 1985లలో ఆయన ప్రత్తిపాడు నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా పనిచేశారు. 1989లో ఆయన కాంగ్రెస్ నుంచి పోటీ చేసి అదే ప్రతిపాడులో ఘన విజయం సాధించారు. అయితే 1994లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ముద్రగడను ప్రతిపాడు ఓటర్లు మొదటి సారి ఓడించి కోలుకోలేని షాక్ ఇచ్చారు . దాంతో ముద్రగడ పూర్తిగా రాజకీయ నిర్వేదానికి లోనై ఇక ఈ జన్మలో ప్రత్తిపాడు నుంచి పోటీచేయనని ప్రకటించారు. అసలు ప్రత్తిపాడులో అడుగుపెట్టబోనని శపథం కూడా చేశారు.తర్వాత మళ్లీ టీడీపీలో చేరిన ముద్రగడ పద్మనాభం కాకినాడ ఎంపీగా గెలిచారు. తర్వాత 2009లో ముద్రగడను దివంగత నేత వైఎస్సార్ పిలిచి మరీ ప్రత్తిపాడు నుంచి పోటీచేయాలని అడిగారు. కానీ ఆయన ప్రత్తిపాడు నుంచి చేయనని మరోసారి స్పష్టం చేశారు. అంతే కాదు కాపు ఓటర్లు అధికంగా గల పిఠాపురం నుంచి పోటీ చేస్తానని చెప్పి టికెట్ తెచ్చుకున్నారు. అయినా ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. వైసీపీ నాయకుడిగా ఉన్న ముద్రగడ మళ్లీ ప్రత్తిపాడు వైపు చూస్తున్నారన్న టాక్ నడుస్తోంది. మరి ప్రత్తిపాడులో పోటీ చేయను అని చెప్పి.. దాదాపు మూడు దశాబ్దాలుగా ఆ నియోజకవర్గానికి దూరంగా ఉన్న ముద్రగడ మళ్లీ ప్రత్తిపాడు వైపు చూస్తున్నారన్న అంశం హాట్ టాపిక్‌గా మారింది. అయితే తన కోసం కాదని తన కుమారుడు గిరి రాజకీయ భవిష్యత్తు కోసం అని ఆయన తన సన్నిహితులతో చెబుతున్నారని ప్రచారం సాగుతోంది.ముద్రగడ కుమారుడు గిరిబాబుని ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జిగా అధినాయకత్వం నియమిస్తుందని అంటున్నారు. తనతో పాటు, తన తండ్రి ప్రాతినిధ్యం వహించిన ప్రత్తిపాడు నుంచి తన వారసుడిని పోటీకి దించి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ముద్రగడ చూస్తున్నారంట. ముద్రగడకి పిఠాపురంపై ఆసక్తి ఉన్నా.. అక్కడ పవన్‌కళ్యాణ్ ఉండటంతో ఇక కుమారుడికి గెలిచే సీన్ అందదని .. అందుకే గత్యంతరం లేని స్థితిలో ప్రత్తిపాడు వైపు చూస్తున్నారని చెప్తున్నారు.కుమారుడి భవిష్యత్తు దృష్ట్యా ముద్రగడ తన పట్టు సడలించుకుని ప్రత్తిపాడు నుంచి వారసుడిని దించి వైసీపీ తరఫున వచ్చే ఎన్నికల్లో అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకోవాలని చూస్తున్నారని టాక్ నడుస్తోంది. అదే జరిగితే మూడు దశాబ్దాల క్రితం తాను పట్టిన శపథాన్ని ముద్రగడ పక్కన పెట్టి ప్రత్తిపాడులో రాకీయం మొదలుపెడతారన్న మాట. అయినా ముద్రగడ అనుకుంటే సరా.. జగన్ వారికి అవకాశమివ్వాలి కదా.

# మింగుడు పడని పవన్ వ్యవహారం

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పవన్ కల్యాణ్ ఎంట్రీ ఎలా జరిగినా గత ఎన్నికల్లో మాత్రం గ్రాండ్ వెల్ కమ్ జరిగిందనే చెప్పాలి. జనసేన పార్టీ వంద శాత స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ గెలిచింది. అయితే పవన్ కల్యాణ్ రాజకీయాల్లో కొత్త ఒరవడి సృష్టించాలనుకుంటున్నారు. తన,మన అనేది లేకుండా అవినీతికి తావివ్వని పాలన అందివ్వాలన్న ఆలోచనతో ఉన్నారు. ప్రత్యర్థులను ఒకవైపు కట్టడి చేస్తూనే కూటమి పార్టీలలో జరుగుతున్న తీరును కూడా ఎండగట్టేందుకు ఆయన ఏమాత్రం వెనకాడటం లేదు. కానీ పవన్ కల్యాణ్ చర్యలు కొందరు కూటమి నేతలకే రుచించడం లేదు. ప్రధానంగా టీడీపీ నేతలు పవన్ కల్యాణ్ ఇలా వ్యవహరిస్తే తమ పరిస్థితి ఏంటన్న భావనకు వచ్చారు. పవన్ కల్యాణ్ మొన్నటి వరకూ మౌనంగానే ఉన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, అటవీ శాఖలను ఏరి కోరి తీసుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆ శాఖలపై అధ్యయనం చేసిన తర్వాత రంగంలోకి దిగారు. తిరుపతిలో సనాతన ధర్మం అంటూ సభను ఏర్పాటు చేసి ఒకింత బీజేపీతో పాటు టీడీపీకి కూడా తన ఆలోచనలను చెప్పకనే చెప్పారు. తర్వాత కొద్దిరోజులు గ్యాప్ ఇచ్చి హోం శాఖపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హోంశాఖను తాను తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హోం శాఖ సరిగా పనిచేయడం లేదని ఆయనే విమర్శలు చేసి సొంత కూటమి ప్రభుత్వాన్నేఇరుకున పెట్టారు. అది ఏ ఉద్దేశ్యంతో చేసినా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వాన్ని డ్యామేజి చేశాయి. అయినా చంద్రబాబు పవన్ కల్యాణ్ ను పిలిపించుకుని మాట్లాడారు. శాంతిభద్రతల సమస్యను సీరియస్ గా తీసుకున్న చంద్రబాబు వరసగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. ఇలా మిత్రపక్షాలయిన వారికి కొంత ఇబ్బంది పెట్టినా పవన్ చేసిన పనికి ప్రత్యర్థులపై కేసులు నమోదవుతున్నాయని అని కొందరు సంతృప్తి చెందారు. తాజాగా కాకినాడ పోర్టుకు వెళ్లి హడావిడి చేసిన పవన్ కల్యాణ్ అక్కడ ఇంకా రేషన్ బియ్యం విదేశాలకు స్మగ్లింగ్ అవుతున్న విషయాన్ని బాహ్య ప్రపంచానికి తెలియపర్చారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలవుతుంది. పోలీసులు, అధికారులు కూటమి ప్రభుత్వం చెప్పినట్లు వినేవారే. కా?నీ పవన్ చేసిన హడావిడికి అది రివర్స్ లో ప్రభుత్వానికే డ్యామేజీ అయింది. రేషన్ బియ్యం పెద్దయెత్తున తరలిపోతున్నాయంటూ చేసిన కామెంట్స్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. రేషన్ మాఫియాను అరికడతామని ఆయన చెప్పినప్పటికీ ఇది ప్రభుత్వ వైఫల్యమేనని అందరూ అనుకోవాల్సి ఉంటుంది. దీనిని ఆసరాగా చేసుకుని అంబటి రాంబాబు వంటి వారు పయ్యావుల కేశవ్ వియ్యంకుడే మాఫియాకు మార్గదర్శి అని అనడం కూడా మరింత రచ్చగా మారింది. చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని పవన్ కోరారని తెలిసింది. అధికారపార్టీలో కొన్ని తెలిసి చూసీ చూడనట్లు వెళ్లాలి. మరికొన్ని విషయాల్లో పట్టుబట్టాలి.కానీ పవన్ కల్యాణ్ మాత్రం తన, మన లేకుండా ఫైర్ అవుతుండటంతో కూటమి ప్రభుత్వానికే ఇబ్బందిగా మారిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అసలు పవన్ కల్యాణ్ బీజేపీ డైరెక్షన్ లో చేస్తున్నారా? అన్న అనుమానాలు కూడా కొందరిలో వ్యక్తమవుతున్నాయి.

టీడీపీని బద్నాం చేయడానికి ఈ రకమైన ప్రయత్నాలు పవన్ చేస్తున్నారా? అన్న సందేహాలు కూడా తెలుగు తమ్ముళ్లు ఆఫ్ ది రికార్డులో అంటున్నట్లు తెలిసింది. కానీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలంటే పవన్ అవసరం కావాల్సి ఉండటంతో చంద్రబాబు కూడా ఉగ్గబట్టి పవన్ ను మెప్పించే ప్రయత్నమే చేస్తున్నారని అంటున్నారు. పవన్ కల్యాణ్ ను ఏమీ అనలేక, చంద్రబాబు తిరిగి టీడీపీ నేతలపై ఫైర్ అవుతూ తన ఫ్రస్టేషన్ ను తీర్చుకుంటున్నారని, పవన్ కల్యాణ్ ఇలా ఒక వే లేకుండా వెళుతుంటే, రాజకీయవ్యూహాలు లేకుండా అడుగులు వేస్తుంటే, మిత్ర పక్షాల ప్రయోజనాలు మర్చి అరుస్తుంటే మాత్రం డ్యామేజీ అయ్యేది మాత్రం కూటమి ప్రభుత్వమేనన్న వాదన మాత్రం బలంగా వినిపిస్తుంది.

# 47 కిలోమీటర్ల పరిధిలో వైజాగ్ మెట్రో

**విశాఖపట్టణం :** విశాఖపట్నం.. వేగంగా అభివృద్ధి చెందుతున్న సిటీ. అభివృద్ధి తోపాటు.. ట్రాఫిక్ కష్టాలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. అటు సిటీ విస్తరిస్తోంది. దీంతో మెట్రో సర్వీసు అనివార్యమైంది. ఏళ్ల తరబడి మెట్రో డిమాండ్ ఉంది. ఎట్టకేలకు అది సాకారం కాబోతోంది. విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. తాజాగా.. మొదటి దశలో చేపట్టే పనుల డీపీఆర్‌కు అనుమతిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఈ నిర్ణయంపై విశాఖ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే విశాఖలో ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారం లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు డీపీఆర్ ప్రకారం.. విశాఖ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు సుమారు 47 కిలోమీటర్ల పరిధిలో ఉంటుంది. ఇందులో గురుద్వారా-పాత పోస్టాఫీసు, తాటిచెట్లపాలెం-చినవాల్తేరు, స్టీల్‌ప్లాంటు-కొమ్మాది మార్గాల్లో మూడు కారిడార్లు ఉండనున్నాయి. వీటి మధ్య మొత్తంగా 42 రైల్వే స్టేషన్లు రానున్నాయి. దీనికోసం 11 వేల 498 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేశారు. కారిడార్ 1లో వడ్లపూడి, శ్రీనగర్, చినగంట్యాడ, స్టీల్‌ప్లాంటు, గాజువాక, ఆటోనగర్, బీహెచ్‌పీవీ, షీలానగర్, కాకానినగర్, ఎన్ఏడీ, మాధవధార, మురళీనగర్, ప్రభుత్వ పాలిటెక్నిక్, విమానాశ్రయం, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, గురుద్వారా, ఎంవీపీ కాలనీ, వెంకోజిపాలెం, హనుమంతువాక, మద్దిలపాలెం, ఆదర్శనగర్, జూపార్క్, ఎండాడ, శిల్పారామం, మధురవాడ, కొమ్మాది, క్రికెట్ స్టేడియం స్టేషన్లు ఉన్నాయి. కారిడార్ 2లో గురుద్వారా- పాత పోస్టాఫీసు మధ్య సుమారు 5 కిలోమీటర్లు ఉండనుంది. ఇందులో మొత్తం స్టేషన్లు ఉన్నాయి. ఆర్టీసీ కాంప్లెక్సు, డాబాగార్డెన్స్, సరస్వతీపార్క్, పూర్ణామార్కెట్, ద్వారకానగర్, పాతపోస్టాఫీసు. కారిడార్ 3 తాటిచెట్లపాలెం- చినవాల్తేరు మధ్య 6.75 కిలోమీటర్ల మేర ఉండనుంది. మొత్తం 7 స్టేషన్లు ఉన్నాయి. రైల్వే న్యూకాలనీ, రైల్వేస్టేషన్, అల్లిపురం కూడలి-ఆర్టీసీ కాంప్లెక్సు, సంపత్ వినాయగర్ ఆలయం, సిరిపురం, ఏయూ, చినవాల్తేరు స్టేషన్లు ఉన్నాయి. మూడు కారిడార్ల నిర్మాణానికి 99.75 ఎకరాలు సమీకరించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు రూ.882 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. మెట్రో ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయని.. మొదటి దశ పనులను వీలైనంత చేపట్టాలని అధికారులు ప్లాన్ చేస్తున్నారు. మొదటి దశ ప్రాజెక్టులో సవరించిన మార్పులను కేంద్రానికి సమర్పించామని చెబుతున్నారు.

# సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా పవన్

**తిరుపతి :** జనసేనాని అటె పాలనలో, అటు పాలిటిక్స్ లో తన మార్క్ క్రియేట్ చేసుకున్నారు. నాయకత్వానికి సిసలైన బ్రాండ్ గా మారారు పవన్. తన స్థాయి ఏంటో, స్టామినా ఏంటో దేశానికి పరిచయం చేశారు. కూటమిలో ఒకడిలా కాకుండా కూటమికి ఒక్కడిలా ఎదిగారు పవన్. ఇచ్చిన మాట కోసం ఎంత దూరమైన వెళ్లే రకం పవన్. ఆ గుణమే ఆయనను లీడర్ గా నిలబెట్టింది. మహారాష్ట్ర ఫలితాల తర్వాత పవన్ క్రేజ్ పై దేశవ్యాప్తంగా కొత్త చర్చ మొదలైంది. ఆయన పాన్ ఇండియా పొలిటికల్ స్టార్ గా మారబోతున్నారా? పవన్ ఏది అడిగినా మోదీ సర్కార్ వెంటనే ఓకే చెబుతోంది కూడా అందుకేనా? ఎన్డీయేలో పవన్ ఈ రేంజ్ ప్రాధాన్యత వెనక అసలు కారణం ఏంటి? రాజకీయంగా పవన్ కల్యాణ్ అడుగులు ఇకపై ఎలా ఉండే ఛాన్స్ ఉంది? ఢిల్లీ టూర్ తర్వాత తెరమీదకు వస్తున్న ప్రశ్నలు ఏంటి?పవన్ కల్యాణ్ అనేది పేరు మాత్రమే కాదు.. ఓ ఎమోషన్. చాలామంది అభిమానులు, అనుచరులు చెప్పే మాట ఇది.

రాజకీయ నాయకుడు కాదు రాజకీయం తెలిసిన నాయకుడు అని పవన్ గురించి గర్వంగా చెబుతుంటారు ఫ్యాన్స్. దానగుణం, సమస్యలపై స్పందించే తీరు.. రాజకీయాలకు అతీతంగా ఆయనను నిజమైన లీడర్ గా నిలిపింది. ఈ క్రేజే కోట్ల మంది అభిమానులకు కారణమైంది. ఆయన మాటను శాసనంగా మార్చింది అనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి.ఆయన ఓ మాట అన్నా, ఓ నిర్ణయం తీసుకున్నా ఆ రేంజ్.. ఇంకో లెవెల్ అంతే. అదే ఇప్పుడు ఎన్డీయేకు కలిసి వస్తుందా అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. అందుకే పవన్ కల్యాణ్ కు ఎన్డీయే ఎక్కడ లేని ప్రాధాన్యం కల్పిస్తోంది. కూటమిలో ఒకడిలా కాకుండా కూటమికి ఒక్కడిలా చూస్తోంది. ఢిల్లీలో ఆయన చక్రం తిప్పడానికి కారణం కూడా అదే.పవన్ ప్రచారం చేస్తే చాలు.. ఓట్లు వచ్చి పడుతున్నాయి. మహారాష్ట్రలో అదే జరిగింది. పవన్ ప్రచారం చేసిన ప్రతీ చోట ఎన్డీయే కూటమి అద్భుత విజయం సాధించింది. పవన్ ప్రచారం వల్లే గెలిచామని ఎమ్మెల్యేలు బహిరంగంగా చెబుతున్నారంటే ఆయన క్రేజ్ అర్థం చేసుకోవచ్చు.ఏపీలో కూటమి ఏర్పాటులో కీలకంగా కనిపించిన పవన్.. విజయంలోనూ అదే స్థాయి పాత్రను పోషించారు. ఈయన పవన్ మాత్రమే కాదు.. తుపాను అని స్వయంగా ప్రధాని మోదీ అంతలా పొగిడింది అందుకే. సొంత ప్రభుత్వంలోని లోపాలను కూడా ఎలాంటి మొహమాటం లేకుండా ఎత్తి చూపుతూ పాలనలోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం పై పవన్ స్పందించిన తీరు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు యావత్ దేశంలోనూ ప్రకంపనలు క్రియేట్ చేశాయి.

# డేంజర్‌లో ముల్లాపెరియార్ డామ్

**తిరువనంతపురం :** సాగునీటి ప్రాజెక్టులు, జలాశయాలు ఉంటే.. అక్కడ గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. పంటలు బాగా పండుతాయి. సాగు, తాగునీటికి కొరత ఉండదు. కానీ, మన దేశంలోని ఓ డ్యామ్ ఇప్పుడు లక్షల మందిని భయపెడుతోంది. ఎప్పుడు కూలుతుందో అని ప్రజలు భయం భయంగా జీవనం సాగిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదం కారణంగా ప్రమాదం జరుగకుండా నివారించే చర్యలపై నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ ప్రాజెక్టే.. కేరళలో ఉన్న 130 ఏళ్ల చరిత్ర ఉన్న ముల్ల పెరియార్ డ్యాం. పురాతన డ్యాం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. భారీ వర్షాలు కురిసినప్పుడు సమీప గ్రామాలు, పట్టణాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ప్రస్తుతం తమిళనాడులో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మరోసారి ముల్ల పెరియార్ డ్యామ్‌పై చర్చ జరుగుతోంది. ఈ డ్యామ్ బద్ధలైతే ఐదు జిల్లాల్లో ఊహకందని నష్టం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. 4.5 లక్షల మంది ప్రజలతోపాటు, వారి ఆస్తులను మింగేస్తుంది. అని ఆనకట్ట భద్రతను పరిశీలిస్తున్న నిపుణులే హెచ్చరిస్తున్నారు.తమిళనాడులో ఉన్న పెరియార్ నదిపై 1880లో అప్పటి బ్రిటిస్ ప్రభుత్వం మద్రాసు ప్రెసిడెన్సీలో అధికారంలో ఉన్న ట్రావెన్ కోసం సంస్థానానికి అధిక వ్యవయంతో నిర్మించిన ముల్ల పెరియార్ డ్యామ్ 1895 లో పని ప్రారంభించింది. నిర్మాణంలో ఉపయోగించిన మోర్టార్ ఈ రికీ డ్యామ్‌లో 8,100 ఎకరాల్లో సుర్ఖీ, సున్నపురాయి మిశ్రమంగా ఉంది. డ్యామ్‌పై వివాదం మిలియన్ల మంది ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేసే చెత్త రాజకీయంగా దిగజారింది. ఆనకట్ట పెరియార్ నదిపై నిర్మించబడింది, ఇది అంతర్ రాష్ట్ర నది కాదు. కొత్త డ్యామ్ నిర్మాణం కోసం ముందుకు వెళ్లేందుకు కేరళ ప్రభుత్వానికి తమిళనాడు నుంచి ఎలాంటి గ్రీన్ సిగ్నల్ అవసరం లేదు. ఇక డ్యామ భద్రతపై అధ్యనం చేసిన ప్రముఖ హైడ్రాలజిస్ట్, ఢిల్లీలోని ఐఐటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపత ప్రొఫెసర్ ఎకే.గోసైన్ భారీ వర్షాలుకురిస్తే డ్యాం కూలిపోవడం ఖాయమని తెలిపారు.ఇదిలా ఉంటే ముల్ల పెరియార్ డ్యామ్ తమిళనాడులో ఐదు జిల్లాలకు తాగునీటి సరఫరా, సాగునీటి సరఫరా చేస్తుంది. విద్యుత్ ఉత్పత్తి అవసాల కోసం పూర్తిగా ముల్లు పెరియార్ డ్యామ్‌పై ఆధారపడి జీవిస్తోంది. రామనాథపురం, తేని, దిండిగల్, శివగంగ, మధురై జిల్లాలు ఈ డ్యామ్ నుంచి పూర్తిగా నీటిపై ఆధారపడి ఉన్నాయి. మొత్తం పరీవాహక ప్రాంత, డ్యామ్ మొత్తం కేరళకు చెందిన భూమిలో నిర్మించింది. బ్రిటిష్ ఇంజినీర్ అయిన జాన్ పెన్నిక్యూక్ తన ఇంటి నిధులతో డ్యామ్ నిర్మిచాడని తమిళనాడుకు చెందిన ప్రభుత్వం వాదించినా కొత్త డ్యామ్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలో ఉన్నారు.

# సిపిఐ కార్యక్రమాలు విజయవంతం చేయాలి

## - సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు




**నరసరావుపేట** కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈ నెల 9, 10న నిరసన కార్యక్రమాలు, విద్యుత్ చార్జీల పెంపు పై ఆందోళన చేయాలని తీర్మానించారు. అదేవిధంగా ఈ నెల 26న సిపిఐ వందో సంవత్సరంలోకి అడుగుడుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కూడా ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, రొంపిచర్ల మండల కార్యదర్శి రోద్ద అంజిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, షేక్ చిన్న జాను, సైదా, తదితరులు పాల్గొన్నారు.



## ఓటీటీలోకి
# అలియాభట్ జిగ్రా


బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం 'జిగ్రా'. ఈ సినిమాకు వసన్ బాల దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది.

ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం డిసెంబర్ 06 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో వచ్చిన ఈ సినిమాలో అలియా భట్ అక్కగా నటించగా.. వేదాంగ్ రైనా తమ్ముడి పాత్రలో నటించాడు. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో మెరిశాడు.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తమ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన సత్యభామ ఆనంద్ (అలియా భట్) తమ్ముడికి (వేదాంగ్ రైనా) అన్ని తానై పెంచుతుంది. అయితే ఒక బిజినెస్ పని మీద హన్షదావో అనే దీవికి వెళతాడు అంకుర్. ఈ క్రమంలోనే అతడి చేయని తప్పుకు డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటాడు. అయితే డ్రగ్స్ వాడినందుకు కోర్టు అంకుర్‌కు మరణశిక్ష విధిస్తుంది. ఈ విషయం సత్యభామకి తెలియడంతో తన తమ్ముడిని కాపాడుకునేందుకు హాన్షదావోకి వెళుతుంది.

అయితే సత్య అక్కిడికి వెళ్లాక ఆమెకు ఎదురైన పరిస్థితులేంటి? తన తమ్ముడిని మరణశిక్ష నుంచి తప్పింది బయటకు తీసుకువచ్చిందా.. అసలు అంకుర్ డ్రగ్స్ కేసులో ఎలా ఇరుక్కున్నాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

## నాకు అదే పెద్ద విజయం
# - అల్లు అర్జున్



'పుష్ప', 'పుష్ప 2' సినిమాలతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరు ప్రపంచవ్యాప్తంగా మోత మోగిపోతుంది. ఆ సినిమాలు ఇచ్చిన సక్సెస్‌లు అలాంటివి మరి. కానీ ఈ సినిమాల కంటే కూడా తనకు అసలైన విజయం వేరే ఉందని తెలుపుతూ.. అల్లు అర్జున్ ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ మ్యాటర్‌లోకి వెళితే.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2 ది రూల్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలై రూల్ చేస్తోంది. 'పుష్ప' చిత్రంతో తన సత్తా చాటిన అల్లు అర్జున్, ఇప్పుడు 'పుష్ప 2'తో మరోసారి తన పవర్‌ని బాక్సాఫీస్‌కి పరిచయం చేస్తున్నారు. అయితే 'పుష్ప', 'పుష్ప2'లు ఎంతగొప్పగా విజయాలు సాధించినా కూడా.. అల్లు అర్జున్‌కు మాత్రం వాటికంటే కూడా పెద్ద విజయం ఒకటుంది. అదేంటని అనుకుంటున్నారా? 'పుష్ప 2' విడుదల వేళ తన కుమారుడు అల్లు అయాన్ రాసిన లేఖ. అవును.. ఈ లేఖని ట్విట్టర్ ఎక్స్‌లో షేర్ చేసిన అల్లు అర్జున్ ఇదే తను సాధించిన అతి పెద్ద విజయమని ప్రకటించారు.

అల్లు అయాన్ తన స్వ హస్తాలతో 'ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ యు నాన్న' అంటూ ఓ లేఖను రాశారు. ఈ లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేసిన అల్లు అర్జున్ ఎమోషనల్ అవుతూ.. ఈ లెటర్ తన హృదయాన్ని హత్తుకున్నట్లుగా పేర్కొన్నారు. ఇంతకీ ఈ లెటర్‌లో ఏముందంటే.. "మీ సక్సెస్ పట్ల నాకు ఎంత గర్వంగా ఉందో చెప్పేందుకు ఈ లెటర్ రాస్తున్నా నాన్న.. ఈరోజు నాకు చాలా ప్రత్యేకం.. ఎందుకంటే ప్రపంచంలోనే ఒక గొప్ప నటుడి సినిమా రిలీజ్ అవుతోంది. నాకు మిక్స్‌డ్ ఎమోషనల్ ఫీలింగ్స్ ఉన్నాయి. పుష్ప 2 సినిమా మాత్రమే కాదు.. సినిమా పట్ల నీకున్న నిబద్ధతని తెలియజేస్తుంది.

నా జీవితంలో ఎప్పటికీ నువ్వే హీరో నాన్న. నీకున్న కోట్లాది మంది అభిమానుల్లో నేను ఒకడిని" అంటూ అల్లు అయాన్ ప్రస్తావించాడు. చివరిగా పుష్ప అంటే ఫైర్ కాదు.. వైల్డ్ ఫైర్ అంటూ ఈ లెటర్‌లో పేర్కొన్నాడు. కొడుకు అల్లు అయాన్ చిన్న పిల్లాడు రాసిన లేఖ కాబట్టి ఏమైనా తప్పులు ఉంటే పెద్ద మనసుతో అర్థం చేసుకోండి అని అల్లు అర్జున్ పోస్ట్‌లో ప్రస్తావించాడు.

ఈ లెటర్ చూసిన బన్ని అభిమానులు లైక్స్‌తో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. కాగా, ఈ లేఖలోనే కాదు.. ఇటీవల జరిగిన 'పుష్ప 2' ప్రీ రిలీజ్ వేడుకలోనూ, అల్లు అర్జున్ అటెండ్ అయిన 'అన్‌స్టాపబుల్ షో'లోనూ అల్లు అయాన్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. 'పుష్ప తగ్గేదేలే' అంటూ యాక్షన్ చేసి ఫ్యాన్స్‌ను అలరించాడు.

## ఆ అమ్మాయిలా
# పోరాడండి

### నాగచైతన్య వివాహంపై సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్





అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పోస్ట్ ఆసక్తికరంగా మారింది. సామ్ సోషల్ మీడియా వేదికగా స్ఫూర్తినింపే వీడియోలు, కొటేషన్‌లూ పంచుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా అలాంటి వీడియో ఒకటి ఇన్‌స్టా స్టోరీస్‌లో తాజాగా షేర్ చేసింది. ఈ వీడియోలో ఒక అమ్మాయి, అబ్బాయి మధ్య కుస్తీ పోటీ జరుగుతోంది. మొదట్లో ఆ అబ్బాయి పూర్తి ఆత్మవిశ్వాసంతో ఆటలోకి దిగుతాడు. చివరికి అమ్మాయి చేతిలో ఓడిపోతాడు. ఈ వీడియో షేర్ చేసిన సామ్.. 'ఈ అమ్మాయిలా పోరాడండి' అంటూ క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం పోస్ట్ వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.

## పుష్ప 2తో ఆల్ ఇండియా
# హిస్టరీ కొట్టావు : రాంగోపాల్ వర్మ



నేషనల్ అవార్డు విన్నర్, టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పుష్ప ది రూల్'. బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా రష్మిక మందన్నా కథానాయికగా నటించింది. ఇక తెలుగు ప్రేక్షకులతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ప్రీమియర్స్ నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ మూవీపై దిగ్గజ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. పుష్ప 2 ది రూల్ సినిమాతో ఆల్ ఇండియా ఇండస్ట్రీ హిట్ ఇచ్చినందుకు అల్లు అర్జున్‌తో పాటు చిత్ర బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు. అల్లు అర్జున్ ఈజ్ మెగా మెగా మెగా మెగా మెగా స్టార్ అంటూ ఆసక్తికర కామెంట్ చేశారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. పుష్ప 2 విడుదలకు ముందుకూడా మెగా కంటే అల్లు ఎన్నో రెట్లు మెగా అని, కేవలం గ్లోబల్ స్టార్ మాత్రమే కాదు, ప్లానెట్ స్టార్ అని వర్మ కితాబునిచ్చాడు.

## రష్మిక సినిమాకు
# స్టార్ హీరో వాయిస్



పుష్ప సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా . చేతినిండా ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న ఈ భామ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ది గర్ల్‌ఫ్రెండ్. రష్మిక లీడ్ రోల్‌లో వస్తోన్న ఈ చిత్రానికి టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా కాలానికి ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తుంది. ఈ మూవీ టీజర్‌కు స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ ఇచ్చినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. సిల్వర్ స్క్రీన్‌పై సూపర్ కాంబోగా నిలిచిన రష్మికమందన్నా-విజయ్ దేవరకొండ ప్రేమలో మునిగి తేలుతున్నట్టు ఇప్పటికే ఇండస్ట్రీ సర్కిల్‌లో న్యూ హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. గర్ల్‌ఫ్రెండ్‌కు సపోర్ట్ ఇస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీలో చికాగో బ్యూటీ అనూ ఇమ్మాన్యుయేల్ కీ రోల్‌లో కనిపించనుంది. ఈ మూవీని అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని తెరకెక్కిస్తున్నారు. కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.

# సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు అయ్యింది. సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా విషాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల మధ్య జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందారు.

బుధవారం రాత్రి పుష్ప 2 బెనిఫిట్ షోను చూసేందుకు హీరో అల్లు అర్జున్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌కు రాగా.. అతడిని చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో తొక్కిసలాట చోటుచేసుకున్నది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. దీంతో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి (39) అనే మహిళతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) కింద పడిపోయి జనాల కాళ్ల మధ్య నలిగిపోయారు. వారిద్దరూ తీవ్ర గాయాలతో సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే తల్లీకుమారులను పోలీసులు పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. ఆ తర్వాత ఓ ప్రైవేట్ దవాఖాన తరలించగా.. చికిత్స పొందుతూ రేవతి మృతి చెందారు. శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్?హాస్పిటల్‌కు తరలించగా.. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. అయితే ఈ ఘటనకు సంబంధించి సంధ్య థియేటర్? యాజమాన్యంపై కేసు నమోదు అయ్యింది. థియేటర్ యాజమాన్యం సెక్యూరిటీ సరిగ్గా ఏర్పాటు చేయకపోవడంతోనే తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందరాని పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు సంధ్య థియేటర్ యాజమాన్యంపై ఎఫ్‌ఐఆర్ ఫైల్ చేశారు.

